ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 18, ఏప్రిల్ 2023 | 16 పేజీలు



## గుండెపోటుతో మూడేళ్ల బాలుడు మృతి

తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో ఘటన



16లో...

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వి నియోగం చేసుకోవాలి

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



16లో...

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



16లో...












# కార్యాలయం దాటకుండానే కార్వాయి..

- తొమ్మిది మందిని తే...
కేసు లేకుండా తేల్చేస్తా...
- లేదంటే ట్రాక్టర్ వదిలేసుకో...
- కథా.. స్క్రీన్‌ప్లే..దర్శకత్వం
రేంజర్‌సార్...
- ఇది అధికారుల విచారణ తీరు...
- గుట్టు చప్పుడు కాకుండా
గూడుపుటాని
- ఇసుక, రాయి అక్రమ తరలింపు
చాటున ఇంత రాజకీయమా...
- డీఎఫ్‌వో సార్ మీరైనా యాక్షన్
తీసుకోండి.!

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:**

"చూసే వారికి చిన్న విషయంలానే కనిపిస్తుంది... ఒక్క ట్రాక్టర్ లోడు రాయిని వదిలిపెడితే ఇంతలా పీడిస్తారా... ఇంత రాద్ధాంతం అవసరా అనిపిస్తుంది... కానీ ఇది ఒక్క ట్రాక్టర్ లోడు కాదు... ఇన్ని సంవత్సరాలుగా పదులు... వందల సంఖ్యలో ట్రాక్టర్ లోడ్‌లు తరలించి అక్రమంగా సంపాదించి ఉంటారనేది ఎవరికి తెలియదు..." అధికారుల విచారణ అంటే... ఎక్కడ సంఘటన జరిగింది అదే ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిసర ప్రాంతాల వారిని విచారించి వారి వద్ద నుంచి సమాచారాన్ని రాబట్టి ఆ వివరాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తారు... అయితే ఇక్కడ మాత్రం అటవీ అధికారి విచారణ స్టైల్‌ని పూర్తిగా మార్చేశాడు. తాను ఉన్న చోటికే ఎవరినో ఒకరిని మొత్తం తొమ్మిది మందిని తీసుకొని రా... వారితో మాట్లాడి అసలు అక్కడే ఏం జరగలేదని రిపోర్టు రాసేస్తా... నేనొచ్చి విచారణ చేస్తే కథ వేరుంటది... నువ్వే తీసుకొని రా... లేకపోతే ట్రాక్టర్‌ని వదిలిపెట్టుకో... అంటూ సదరు అటవీ అధికారి ట్రాక్టర్ యజమానికి బెదిరింపు కాల్స్ చేసి మరీ విచారణకు మనుషులను రప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అసలు ఏం జరుగుతుందో కూడా తెలియని సదరు వ్యక్తి అయోమయంలో పడ్డాడు. లంచం తీసుకున్న అధికారిని కాపాడేందుకు కంటితుడుపు చర్యగా... ఏదో నాన మాత్రంగా... తూతూ మంత్రంగా విచారణ చేసి మమ అనిపిస్తే చాలు అనుకుంటున్నారు. అయినా గుట్టు చప్పుడు కాకుండా ఇంతలా గూడుపుటాని చేస్తున్నా జిల్లా అటవీ అధికారి ఏం చేస్తున్నాడంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నాడు. ఇసుక, రాయి తరలింపు వెనుక ఇంత రాజకీయం చేస్తున్నారంటే ఎంత మందికి ఈ విషయంలో కనెక్షన్ ఉందో అర్థమవుతోంది. కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారి అధికారుల వరకు అందరూ లంచం తీసుకున్న ముఠాలో ఉన్నందు వల్లనే ఇలా గూడుపుటాని చేస్తున్నారని, విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సిన వారు తూతూ మంత్రంగా విచారణ చేసి ఏదో చేశాంలే... అక్కడే అలాంటివి ఏవీ జరగలేదు... అక్రమ రవాణా ఊసే లేదంటూ రిపోర్టులు రాసి ఉన్నతాధికారులు ఇచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– కథా.. స్క్రీన్‌ప్లే..దర్శకత్వం రేంజర్‌సార్...**

ఇదేంటి... కథా.. స్క్రీన్‌ప్లే.. దర్శకత్వం ఈ మాటలు మనం సినిమాకు సంబంధించి వింటాం కదా... ఇక్కడేంటి అటవీ రేంజర్‌ను ప్రస్తావిస్తున్నారని అనుకుంటున్నారా... తాజాగా లక్ష్మీదేవిపల్లి అటవీ ప్రాంతంలో ఓ అటవీ అధికారి చేస్తున్న అక్రమాలకు సంబంధించిన ప్రచురితమైన 'ఆలీ అడ్డా...'కు దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, కథా అన్ని తానై రేంజర్ వ్యవహరిస్తున్నాడని పలువురు చెప్తున్నారు. అటవీ శాఖ అధికారి తన పరిధిలో ఉన్న అటవీ సంపదతో పాటు ఇసుక, రాయి, మట్టి తోలకాలకు అనధికారికంగా సిగ్నల్ ఇస్తూ.... అందినకాడిని దోచుకుంటూ ఉన్నతాధికారులు ఎవరు రాకుండా కాపలా కాస్తూ దర్జాగా అక్రమ రవాణాకు తెరలేపిన అటవీ అధికారిని కాపాడేందుకు కథ... స్క్రీన్‌ప్లే... దర్శకత్వం మొత్తం ఓ రేంజర్ అధికారి ప్రదర్శిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ రేంజర్ అధికారి అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అన్నింట్లో తానే అన్నట్లుగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడిన, లంచాలు తీసుకుంటున్న అదికారిని కాపాడేందుకు తప్పుడు నివేదికలు ఇచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆలీ అడ్డాను కాపాడేందుకు తాను కూడా ఎంతోకొంత తీసుకొని ఉండి ఉంటాడని, లేకపోతే కిందిస్థాయి అధికారి తప్పు చేస్తే రేంజర్ స్థాయి అధికారి ఎలా కప్పి పుచ్చుతాడంటూ ఆరోపణలు వినవస్తున్నాయి.

**– డీఎఫ్‌వో సార్ మీరైనా యాక్షన్ తీసుకోండి.!**

అయ్యా... సార్... జిల్లా అటవీ అధికారి గారు... లక్ష్మీదేవిపల్లి మండలంలో ఇంత జరుగుతున్నా మీ నోటీస్‌కు ఈ విషయాలు ఏవీ రాలేదా సార్... తమ శాఖలోని సిబ్బంది తప్పు చేస్తే... తామే ఎందుకు శిక్షించుకోవాలని ఆలోచిస్తున్నారా... అటవీ సంపదను దర్జాగా అమ్మేసుకుంటే మంచిగా సారూ...! ఎవరైనా అడవిలో కట్టెల కోసం వెళ్లినా వారిని తరిమివేసే అధికారులు, సిబ్బంది అడవిలోని ఇసుక, రాయి, మట్టిని ఎలా అమ్ముకుంటాడు... తనకు ఎవరైనా సమాచారం ఇస్తే... వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి అక్రమార్కుల నుంచి డబ్బులు లాక్కొని తనకు ఎవరైతే సమాచారం ఇచ్చారో.. పలానా వాళ్లు నాకు ఫోన్ చేయడం వల్లనే ఇక్కడికి వచ్చానని చెప్పి ఇరువురి మధ్య గొడవలకు కారణమవుతున్నాడు. మీరైనా జర నజర్ పెట్టండి సారూ...ఇలాంటి చీడపురుగులు ఉంటే మీ శాఖకే మాయని మచ్చ అవుతుంది సార్... పూర్తి విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చి అవినీతికి పాల్పడిన అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు.

# పేదల పక్షపాతి దండి భాస్కర్

**భాస్కర్ ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి**

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

కమ్యూనిస్టు నేతగా, విలేకరిగా దండి భాస్కర్ పేద ప్రజల పక్షాన అండగా నిలిచారని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని దండి భాస్కర్ స్తూపం వద్ద ఆయన ఏడవ వర్ధంతిని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్‌మౌలానా ఆవిష్కరించారు. చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో భాగం మాట్లాడుతూ.. ఖమ్మం రూరల్ మండలంలో సీపీఐని నిలువరించాలని ప్రత్యర్థులు ఎన్నో ఎత్తుగడలు పన్నారన్నారు. ఒకానొక క్రమంలో మహ్మద్ మౌలానాను తుద ముట్టించాలని ప్రయత్నాలు కూడా చేశారన్నారు. కానీ ధైర్యవంతుడైన దండి భాస్కర్ ఎర్రజెండా చేతపట్టి ప్రత్యర్థులకు ఎదురు నిలిచాడన్నారు. యువకులకు పోరు ముగ్గులు నేర్పుతూ ప్రజలను చైతన్య పరుస్తూ ఎర్రజెండాను అజరామరంగా నిలబెట్టారన్నారు. విలేకరిగా పేదల కోసం భాస్కర్ తన అక్షరాలను ఎక్కుపెట్టి అధికారులకు కనువిప్పు కలిగించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి పథకాన్ని వారికి అందించడంలో ముందుండేవారన్నారు. చదువుకునే రోజుల్లో ఉద్యమంలో నాపై ప్రత్యర్థులు వ్యవహరించిన తీరును తప్పుబట్టి భాస్కర్ తనకు క్షమాపణ చెప్పించాడన్నారు. ఇలా భాస్కర్ గురించి చెప్పుకుంటూ పోవాలంటే అనేక సంఘటనలు ఉన్నాయన్నారు. నేటి యువత భాస్కర్ ఆశయాలను పునికిపుచ్చుకుని ఎర్రజెండా చేతబట్టి పేదల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం దండి భాస్కర్ అభిమానులు రాజు, మున్నాలు అక్కడికి వచ్చిన శ్రేణులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా జనంసాక్షి రిపోర్టర్ కడపర్తి రఘురాం బారగూడెం గ్రామంలోని దర్గాలో భాస్కర్‌పేరు మీద ఒక్కపొద్దు ఉన్న వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి నాయక్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీ మేళ్లచెరువు లలిత, మండల సమితి సభ్యులు దండి రంగారావు, ఓరుగంటి శేషగిరిరావు, మిడకంటి పెద వెంకటరెడ్డి, వెన్నం భాస్కర్‌రావు, గణపరపు వీరన్న, వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ గ్రామంలో వైద్య శిబిరం

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన టేకులగూడెంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని గ్రామంలో జ్వరం లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నా వారిని గుర్తించి మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో మలేరియా మాస్ స్క్రీనింగ్ సింథటిక్ సర్వే నిర్వహించారు. గ్రామప్రజలందరి రక్త పరీక్షలు నిర్వహించి ఆర్డీటీ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వీరాస్వామి, ఎంటీఎస్ అరుణ్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పి పవన్ వర్మ, హెల్త్ అసిస్టెంట్లు వెంకట్, ప్రవీణ్, ఆశాలు లావణ్య, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ

**పినపాక ప్రభాతవార్త:**



రంజాన్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లిం దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల రైతు వేదిక కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ ముస్లింలకు రూ.29వేల నగదుతో పాటు మండల పరిధిలోని 130 మంది నిరుపేద ముస్లింలకు దస్తులు పంపిణీ చేవారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగా దసరా పండుగకు సందర్భంగా ఆడపడుచులకు చీరలు పంపినీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు దుస్తులు పంపిణీ చేస్తున్నారు అని, అదేవిధంగా రంజాన్ పర్వదిన సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరులకు తోపాలను, దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ గోగ్గల నాగేశ్వరావు, ఆత్మ కమిటీ చైర్మణ్ పొనుగోటి భద్రయ్య, అమరారం ఎంపీటీసీ కాయం శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహారావు, రెవెన్యూ రైలు బాలకృష్ణ, వీరభద్రం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్ఫోర్స్మెంట్ టీం ద్వారా అనధికార నిర్మాణాల తొలగింపు

**సొటి ప్లానర్ వెంకన్న**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బల్దియా పరిధిలోని 44 డివిజన్ తిమ్మాపూర్ బెస్తం చెరువు ప్రాంతంలో అనాధికారికంగా నిర్మించిన ఏసీషెడ్, ప్రహరి గోడను, దూపకుంట సర్వే నెంబర్ 1509లో అనాధికారలే అవుల్ హద్దు రాళ్లను జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ బృందం ఆధ్వర్యంలో నిర్మాణాలను సోమవారం తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా అనాధికారికంగా స్థలాలను అక్రమించుకొని నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకొని, క్రిమినెల్ కేసులు నమోదు చేయడంతో పాటు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సిఐ క్రాంతికుమార్, ఎస్ఐ రాజిరెడ్డి, రెవిన్యూ, ఇరిగేషన్ ఏఈ, ఆర్ఐ రాంబాబు, ఏఎస్ఐ లక్ష్మినారాయణ, డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం



బోనకల్/మధిర,ఏప్రిల్17(ప్రభాతవార్త)

రోడ్డుపై ద్విచక్రవాహనంతో వెళ్తున్న వ్యక్తిని వెనుకనుండి వచ్చిన లారీ వేగంగా ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృత్యువాతపడిన సంఘటన మండల పరిధిలోని సిరిపురం శివారు బోనకల్ మండలం కలకోట మధ్య వైరాబ్రిడ్జి ప్రాంతంలో సోమవారం జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన వేమురాజాబాబు(50) చెరువు చాపలను అమ్ముకునేందుకు గాను గ్రామం నుండి మధిర వైపుకు వస్తున్న క్రమంలో వెనుకనుండి వచ్చిన లారీ ఢీకొంది. ఈప్రమాదంలో రాజాబాబు శరీరం ఛిద్రంగా నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన తరువాత లారీ డ్రైవర్ లారీని ఆపకుండా వెళ్ళిపోవడంతో గమనించిన స్థానికులు వెంబడించి సిరిపురం గ్రామం వద్ద నిలుపుదలచేసారు. ఈకేసును బోనకల్ పోలీసులు నమోదుచేసి, సంఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. శవపంచనామా నిమిత్తం మధిర సిహెచ్‌సికి తరలించారు. అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు బోనకల్ఎస్ఐ కవిత తెలిపారు. కూలీ పనులను చేసుకుని జీవనం సాగించే రాజాబాబు గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండేవాడని, ఇంటినుండి బయటకు వెళ్ళిన క్షణాల్లోనే లారీ ప్రమాదంలో మృత్యువాత పడడంతో కలకోట గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి. మృతుని కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. నెలకొన్నాయి. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నాడు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి



సత్తుపల్లి ప్రభాతవార్త:

ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు చేసుకుంటున్నా ముస్లింలతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సత్తుపల్లి పాత సెంటర్‌లోని జామ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో నెలరోజులపాటు ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ రంజాన్ మాసంలో అల్లా అందరిని చల్లగా చూడాలని, ఈ సందర్భంగా పొంగులేటి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, గూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి జామ మసీద్ అధ్యక్షులు మొఖం హుస్సేన్, ముస్లిం పెద్దలు అబ్దుల్ వహీద్, జాన్మియా, ఎస్.కే.రఫీ, ఎండి.రియావుద్దీన్, ఫైజుద్దీన్, సైబుద్దీన్ తదితర ముస్లింలుతో పాటు మొరిశెట్టి సాంబశివ గుప్త, మల్లిరెడ్డి మురళి రెడ్డి, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**- వేలాదిగా తరలివచ్చిన ముస్లీంలు**

కొత్తగూడెం, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త):

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వైభవంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖ మౌల్వీలు,



వేలాది మంది ముస్లీం సోదరులు హాజరయ్యారు. స్థానిక కేసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందును హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు



పాల్గొని ప్రారంభించారు. ప్రపంచంలో శాంతి సమాధానాలు నెలకొని పలువురు ముస్లీం మత పెద్దలు దువా చేశారు. ఇంకా జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న గడల ఆయురారోగ్యాలతో శత వసంతాల విలసిల్లాలని దువా చేశారు. అల్లాహ్ యొక్క



మహిమతోనే నా చిన్న ఆరోగ్య సమస్య నుంచి బయట పడ్డానని నమ్ముతున్నానని, అన్ని మత గ్రంథాల్లో కూడా మానవాళి శాంతి సమాధానాలతో మెలగాలని బోధిస్తున్నాయని, మనం కలలు కంటున్న నూతన కొత్తగూడెం నిర్మాణంలో ముస్లీం సోదరులు నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

-------

# ఎమ్మెల్యే చేతులమీదుగా రంజాన్ గిఫ్ట్ బాక్సులు పంపిణీ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంలకు అందించే గిఫ్ట్ బాక్సులను శాసనసభ్యుడు పొదెం వీరయ్య చేతులమీదుగా ముస్లీంలకు సోమవారం అందించారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా ఈ గిఫ్ట్ బాక్సులతో పాటు ప్రభుత్వం నుండి రంజాన్ పండుగ ఇఫ్తార్



వేడుకకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.37వేల చెక్కును ముస్లీంలకు అందించారు. రానున్న రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీంలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ ప్రతాప్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ,సర్పంచ్ సోడె జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, లంకా శివ, కనుబుద్ది దేవా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పర్ణశాల హుండీ లెక్కింపు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ హుండీ లెక్కింపు సోమవారం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. 25.08.2022 తేదీ నుండి సోమవారం వరకు హుండీ ఆదాయం రూ.16,38,680లు వచ్చింది. స్వచ్ఛంద సంస్థ సభ్యులచే హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, సీసీ అనిల్‌కుమార్, పర్ణశాల దేవాలయ ఇంచార్జ్ రమేష్, సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బంగారు గొలుసు లాక్కెళ్ళిన గుర్తు తెలియని దొంగ

నేలకొండపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

మూటాపురం గ్రామం నందు సోమవారం ఇంటి ముందు ఒంటరిగా కూర్చున్న కస్తూరి అనే మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని దొంగ లాక్కుని ఉడాయించారు. దీని విలువ సుమారు రూ.లక్ష నలబై వేలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## గుంతలను పూడిపించిన సర్పంచ్ లూనీ



కామేపల్లి, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదురుగా ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పై ప్రమాద భరితంగా ఉన్న గుంతలపై సర్పంచ్ జాటోత్ జాయి లూనీ సోమవారం మరం పోయించి పూడిపించారు. దీంతో వాహనదారులు,ప్రయాణీకులు,గ్రామస్తుల పడుతున్న అవస్థలు తొలగిపోయాయి. రాకపోకలు సునాయసంగా సాగుతున్నాయి. ఈ విషయంలో సర్పంచ్ కృషి,పట్టుదలను గ్రామస్తులు, ప్రయాణీకులు,వాహనదారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృతి



సత్తుపల్లి ప్రభాతవార్త:

సత్తుపల్లి పెద్ద వంతన సమీపాన సోమవారం తెల్లవారు జామున రెండు లారీలు ఢీ కొనగా ఇద్దరు డ్రైవర్లు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన సత్తుపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం వైపు నుండి అశ్వరావుపేట వైపు వెళ్తున్న లారీ అశ్వరావుపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న మరో లారీ సత్తుపలనఇల సమీప పెద్ద వంతం వద్దకు రాగానే అతివేగంగా వచ్చి రెండు లారీలు ఢీ కొనడంతో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి అక్కడే మృతి చెందగా లారీ క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య నిమిత్తం ఖమ్మం హాస్పిటల్‌కు పోలీసులు



తరలించారు. మరో వ్యాను వంతెన సమీపంలోనే ఉన్న చెట్టును అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయి వైద్య నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సంఘటన జరిగిన ప్రదేశం వద్దకు ఏసీపీ బొజ్జ రామానుజన్, సిఐ టి.కరుణాకర్ ప్రదేశం వద్దకు వచ్చి పరిశీలించి ట్రాఫిక్ ఏ విధమైనటువంటి అంతరాయం కలక్కుండా క్లియర్ చేశారు. రెండు లారీలు ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన డ్రైవర్ జనుల్ డీసీఎం వ్యాను మృతి చెందిన డ్రైవర్ జగిత్యాల జిల్లా కోడిమల మండలానికి చెందిన నరేష్‌గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్ఐ

*మధిర,ఏప్రిల్14ప్రభాతవార్త*

విద్యార్థులు, యువత ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం కోసం సద్వినియోగం చేసుకోవాలని మధిర పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనిధికాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల అధినేత బట్టాఅంబన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎస్ఐ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ల వినియోగంలో బాగంగా ఉపయోగిస్తున్న ఇంటర్‌నెట్ సేవలతో విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ ఇతర అంశాలపై దృష్టిపెడుతున్నారని, వీటి ద్వారా సైబర్ నేరస్తులు మనకు తెలియకుండానే ఫోన్‌ద్వారా లింక్ అయిన బ్యాంక్ ఖాతాలనుండి నగదును చోరీచేస్తున్న సంఘటనలు అనేకమన్నారు. విద్యార్థులు,యువత సాంకేతికను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు యత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వెంకట్‌గౌడ్ ఇఫ్తార్ విందు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత రమ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌లు ఇల్లెందు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని అయితా పంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణ, మండలానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యల వచ్చి విందును ఆరగించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్‌ను ముస్లిం పెద్దలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏటా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ వస్తుందని దానిలో భాగంగా ఇఫ్తార్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల సత్యాగ్రహ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల సత్యాగ్రహ సభకు కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్,ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ సంత్య, భూక్యా హరి, బానోత్ చిన్న, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్, వీరబాబు తదితరులు శుక్రవారం తరలివెళ్లా రు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల మోడీ సర్కార్ అనుసరిస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను నిరశిస్తూ ప్రదర్శనను గ్రామాల్లో నిర్వహించిన అనంతరం పార్టీ జెండాలు,బ్యానర్లను చేతబూని సభకు వారు తరలివెళ్లారు.




# ఏజెన్సీలో మెరిసిన ఆణిముత్యం

**-సుచిర్ ఇండియా నిర్వహించిన పోటీల్లో తృతీయ స్థానం పొందిన సుజలసాయిశ్రీ**

**-సాయిశ్రీను అభినందించిన పలువురు గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలంలో మారుమూల గ్రామమైన లచ్చిగూడెం గ్రామానికి చెందిన పాయం సుజలసాయిశ్రీ అనే విద్యార్థిని సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సైన్స్ కాంపిటీషన్ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానం సాధించి బహుమతిని పొందింది. ప్రతి సంవత్సరం సుచిర్ ఇండియా




ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీ.వీ.రామన్ జన్మదినం రోజున తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైన్స్ కాంపిటీషన్ పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ పోటీల్లో సుమారు 1.20 లక్షల మంది విద్యార్థులు పాల్గొనగా దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామానికి చెందిన పాయం సుజలసాయిశ్రీ తృతీయ స్థానం సంపాదించడంతో హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో సుజలసాయిశ్రీని నిర్వహకులు సన్మానించి అవార్డులు అందజేశారు. ప్రముఖ సినీ నటుడు అడవి శేషు, సుచిర్ ఇండియా సీఈవో లయన్ డా.వై.కిరణ్ చేతులమీదుగా అవార్డును తీసుకుంది. దుమ్ముగూడెం మండల మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసీ బిడ్డ సాయిశ్రీ ఈ బహుమతిని గెలుచుకోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సుజల సాయిశ్రీతో పాటు తల్లిదండ్రులైన ధర్మరాజు, సావిత్రిలను అభినందించారు. అవార్డు పొందిన సాయిశ్రీ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలో మడోన్న ప్రైవేటు స్కూల్‌లో చదివింది. 5వ తరగతి 7వ తరగతి వరకు నర్సాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదవింది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న సాయిశ్రీ కొత్తగూడెంలోని త్రివేణి పాఠశాలలో విద్యాభ్యాసాన్ని అభ్యసిస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామంలో ఉండి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఈ అవార్డును కైవసం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆయుర్వేద వైద్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**-బట్టిగూడెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద శిబిరం విజయవంతం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆయుర్వేద వైద్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఈ.ఉషారాణి, మోరంపల్లి బంజర ఆయుర్వేద వైద్యురాలు డా.జయ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం బట్టిగూడెం గ్రామంలో సోమవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ .. ఆయుర్వేద వైద్యంలో ఎన్నో రకాల రోగాలకు చికిత్సలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఆయుర్వేదం పట్ల అవగాహన పెంచుకోవాలని వారు తెలిపారు. ఈ వైద్యశిభిరంలో మోకాళ్ల నొప్పులు, కీళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, థైరాయిడ్, దగ్గు, జలుబు, అజీర్తి, మొలలు, నరాల బలహీనత, కిడ్నీల్లో రాళ్ళు, పక్షవాతం వివిధ రకాల చర్మవ్యాధులు, స్త్రీ, శిశు సంబంధిత వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 130 మంది రోగులకు వైద్యసేవలను అందించారు. ఈ శిభిరంలో స్థానిక సరియం సీతారాం, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, పారా మెడికల్ సిబ్బంది పందుల వీరభద్రం, ఈశ్వరి, ఆశా కార్యకర్తలు సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలు తప్పవు

**-ఏఎస్పీ పరితోష్ పంకజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సోమవారం భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వాహనదారులు తప్పకుండా వాహనపత్రాలు, నెంబర్ ప్లేట్‌లు, లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని అన్నారు. గత కొద్ది రోజులుగా 10వ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షలు పూర్తి చేసుకుని సెలవు దినాలతో మైనర్ విద్యార్థులు తరుచూ రోడ్లపై వాహనాలు నడుపుతున్నారని అట్టి మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మోటార్ వాహన చట్టాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని అన్నారు. హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి రక్షింపబడి మీకు .. మీపై ఆధారపడిన కుటుంబానికి ఆసరాగా నిలవాలని తెలియజేశారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్‌లు లేకుండాను, నెంబర్ ప్లేట్‌లపై స్టిక్కర్లు అంటించి, పెండింగ్ చలానాలు కలిగి ఉన్నటువంటి 70 ద్విచక్ర వాహనాలను పోలీసు శాఖ ఆధీనంలోకి తీసుకుని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించి స్వయంగా ఏఎస్పీ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరొక సారి ఈ విధంగా నడుచుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై పీ.వీ.ఎన్.రావు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు గ్రామపంచాయతీల ఎన్నిక నిర్వహణను సిఫార్సు చేయాలి -జీఎస్పీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఐటీడీఏ ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం మూడు గ్రామ పంచాయతీల ఎన్నిక నిర్వహణకు ఎన్నికల కమిషన్‌కు సిఫార్సు చేయాలని ఒకరోజు దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సోందే వీరయ్య మాట్లాడుతూ.. 1996లో అప్పటి కేంద్ర ప్రభుత్వము భూరియా కమిటీ సిఫార్సుల మేరకు గ్రామసభ చట్టమును రూపొందించిందని, ఆ చట్టం మేరకే రాష్ట్ర ప్రభుత్వం 45 జీవోను జారీ చేసిందని, ఆ జీవోను అమలు చేసేందుకు తక్షణమే భద్రాచలంలో గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, పూనేమ్ నాగేశ్వరరావు, తురుషం విజయ, సాయం సన్యాసి, పాయం బాబురావు, కాయం కామేష్ ఈ దీక్షా శిబిరానికి మద్దతు తెలిపిన వారు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ

సారపాక, ప్రభాతవార్త:



అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజేష్ పాండే ఆదేశం అనుసారం అయ్యప్ప స్వామి జన్మనక్షత్రను పురస్కరించుకొని సోమవారం ఉచిత 300 లీటర్ల చల్లని మజ్జిగ వితరణ సాకేతపురి సారపాక గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉదయం 11 గంటల నుండి 3:00 గంటల వరకు నిర్వహించారు. ధర్మజాగరణ సమితి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబీఏడీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి.సుబ్రహ్మణ్యం, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు జాదవుల కనకారావు, వై.కామేశ్వరరావు, కమల్ సాహు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు దిగిన విఓఎలు

**-సంఘీభావం తెలిపిన సీపిఎం**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం ఐకేపీలో పనిచేసి విఓఏల సంఘం సోమవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు తమ న్యాయమైన కోరికలు తీర్చాలని నిరవదిక సమ్మె చేపట్టామని వివోఏల సంఘం తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. 2023 ఏప్రిల్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టామని, ఐకేపీ వీఓఏల సంఘం స్పష్టం చేశారు. వీఓఏలకు రూ.26వేలు గౌరవ వేతనం, పీఆర్సి అమలు చేయాలని, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్య భీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన విఓఏలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలి. వీఓఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనే డిమాండ్లపై సమ్మెకు దిగినట్లు వివరించారు. విఓఏల సమ్మెను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు దీక్షలను ప్రారంభించారు. సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు పూల దండలు వేసి సంఘీభావం తెలియజేశారు. విఓఏల మండల అధ్యక్షురాలు ఎన్.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శులు కామాల్బీ, వసంత, కోశాధికారి పోశమ్మ, పాపారావు, మండలంలోని 62 మంది ఐకేపి విఓఏల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాలుగా ఐకేపీ ఉద్యోగులుగా, సంఘాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ గుర్తింపు లేకుండా వెట్టిచాకిరి చేస్తూ అతి తక్కువ జీతంతో పనిచేయించుకుంటున్న ప్రభుత్వానికి కనువింపు అయ్యే విధంగా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, ప్రభుత్వ మెడలు వంచి, పరిష్కారం అయ్యే విధంగా తన వంతు బాధ్యతగా అసెంబ్లీలో గొంతు ఎత్తుతానని హామీ ఇచ్చారు.

# మతోన్మాద బిజెపిని తరమి కొట్టడమే లక్ష్యం

-కేంద్రం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరుబాట-'ప్రజాపోరుయాత్ర' లో సిపిఐ రాష్ట్ర నేత 'బాగం'



మధిర,ఏప్రిల్17(ప్రభాతవార్త)
దేశంలో రాష్ట్రంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ కార్పోరేట్‌శక్తులకు దేశసంపదను తాకట్టు పెడుతున్న బిజెపి ప్రభుత్వ పాలనను అంతమొందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాగంహేమంతరావు ప్రజలను కోరారు. సోమవారం సిపిఐ జాతీయకమిటి పిలుపులో బాగంగా చేపట్టిన బిజెపికో హటావో-దేశ్‌కో బచావో ప్రజాపోరుయాత్ర మధిర మండలంలో కొనసాగింది. మండల పరిధిలోని మల్లారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో, ఆతరువాత మధిర పట్టణంలోని ఆర్‌వికాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసి సభావేదిక నుండి ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మతోన్మాద విధానాలతో దేశంలో చిచ్చులు రేపి ప్రశాంతంగా ఉన్న దేశాన్ని రామణకాష్టంగా చేసేందుకు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నదన్నారు. కేంద్రం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు అవలంభిస్తున్న కార్పోరేట్ శక్తులకు దేశసంపదను, ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వరంగసంస్థలను కాపాడుకునేందుకు, బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదాన్ని వ్యతిరేకించడంతో పాటు కార్యకలాపాలను నిలువరించేందుకు ఉద్యమాలు ఎంతో అవసరమ న్నారు. దేశ సమైక్యతను కాపాడుకునేందుకు ప్రజలందరు వామపక్షపార్టీగా సిపిఐ నిర్వహిస్తున్న ప్రజాపోరుకు మద్దతుగా నిలావాలన్నారు. ఈకార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బెజవాడరవిబాబు, మండదపురాణి,తోటరామాంజనేయులు,మండల పార్టీ కార్యదర్శి ఊట్లకొండల్‌రావు,లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ తరుపున లింగాల సంఘీబావం :** సిపిఐ పార్టీ చేపడుతున్న ప్రజాపోరుయాత్రకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్,జెడ్పి ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, మండల,పట్టణ అధ్యక్షులు రావూరిశ్రీను,కనుమూరి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపిపిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు లతో కలిసి సంఘీబావం ప్రకటించారు. మతోన్మాత,ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపిని గద్దెదించవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆపార్టీ ఉనికి లేకుండా చేసేందుకు వామపక్షపార్టీలు చేపడుతున్న ఉద్యమాలకు తోడుగా బిఆర్ఎస్ సంపూర్ణమద్దతు ఇస్తుందని లింగాలకమల్‌రాజ్ తెలిపారు.

## ఉచిత అల్పాహారం కొనసాగిస్తాం



వైరా, ఏప్రిల్17,(ప్రభాతవార్త):
లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు జిల్లా 320ఈ ఆధ్వర్యంలో ఖమ్మం, నల్గొండ జిల్లాలో నిరంతరాయంగా మీల్స్ ఆన్ వీల్స్ సాగుతుందని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధు తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ జోనబోయిన గోవిందరావు, జ్ఞానేశ్వరి పెళ్లిరోజు పురస్కరించుకొని బస్టాండ్ ఆవరణలో అల్పాహారం అందించిన అనంతరం మధు మాట్లాడుతూ నిరంతరంగా కార్యక్రమం 60 రోజులు ఉచిత అల్పాహారం కార్యక్రమం పూర్తి అయిందని, ముందు కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ధాతల సహాయంతో దాదాపు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల నందు గ్రామాల్లో దాదాపు 15వేల మందికి పైగా అల్పాహారం అందించామని మధు తెలిపారు. ధాతల ముందుకు వచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు, మరికంటి రామగోపాలకృష్ణ, యనమద్ది శ్రీనివాసరావు, అబ్బూరి రమేస్, రాయల కృష్ణారావు, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేయాలి

వైరా, ఏప్రిల్17,(ప్రభాతవార్త):
రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములు సర్వే నిర్వహించి హక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం అని ప్రకటించిన ప్రభుత్వం పోడు రైతులకు హక్కు పత్రాలు ఎందుకు అందజేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే హక్కు పత్రాలు కాలయాపన చేయకుండా తక్షణమే హక్కు పత్రాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పోడు దరఖాస్తులను తిరిగి పరిశీలించి హక్కు పత్రాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం కావాలని రైతుల పక్షాన కోరారు.
పోడు గిరిజన రైతులందరికీ గిరి వికాస్ పథకం క్రింద బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పోడు రైతులపై అడవిశాఖ అధికారులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా ఐదు లక్షల మంది జనాభా కలిగిన గిరిజనుల, సంక్షేమం, విద్య, అభివృద్ధి కొరకు వెంటనే ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజన, పేదలు నివాసం ఉంటున్న గుడిసెల స్థానంలో ఇళ్ళ ఇర్మాణ పథకం క్రింద రూ.5లక్షలు విడుదల చేయాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షురాలు కొర్సా చిలకమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏలు సోమవారం సమ్మెలో పాల్గొన్నారు. లక్ష్మీనగరంలోసమ్మె శిభిరాన్ని చిలకమ్మ ప్రారంభించి మాట్లాడుతూ .. వీవోఏలకు ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందని, కేవలం రూ.3900ల వేతనంతో వెట్టి చాకిరిచేయించు కుంటుందని, వీవోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిం చాలనిడిమాండ్ చేశారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏలకు ఐడీ కార్డులు, రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు కే.నాగరాజు, కే.కుమారి, కే.వెంకటేష్, జీ.అరుణ, కే.రాజేశ్వరి, వెంకటలక్ష్మి, గుట్టయ్య, జీ.కిసాన్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :
మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీలో ఉన్న కే.లక్ష్మీపురం గ్రామంలో దుమ్ముగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రేసులక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రైతులు తాము పండించిన యాసంగి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించుకొని మద్దతు ధర పొందాలని వారు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ముత్తయ్య, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, గౌరవరం సర్పంచ్ సోడె జ్యోతి, రైతులు మట్టా గంగరాజు, వీరయ్య, కాక రాంబాబు, నర్సింహారావు, తదితర రైతులు పాల్గొన్నారు.




## మత సామరస్యానికి ప్రతీకగా మనమంతా నిలవాలి

-ఇఫ్తార్ విందులో జడ్పీచైర్మన్ 'లింగాల'



మధిర,ఏప్రిల్17(ప్రభాతవార్త)
భిన్న మతాలకు, విభిన్న సాంప్రదా యాలను సోదర భావంతో కొనసాగిస్తున్న మనం దేశంలో రాష్ట్రంలో మతోన్మాదశక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మతసామ రస్యాన్ని సోదరభా వానికి ప్రతీకగా ఐక్యమ త్యంతో నిలవాలని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ ముస్లీంసోదరులను కోరారు. సోమవారం మధిరలో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును రాయపట్నం సెంటర్‌లో గల జామియామసీద్‌లో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పవిత్రరంజాన్ మాసంలో చేపట్టే ఉపవాసదీక్షల అనంతరం జరిగే ఇఫ్తార్‌లో పాల్గొనడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈఇఫ్తార్ విందులో తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్, ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి,ఆర్ఐ జయకృష్ణలతో పాటు పలువురు అధికారులు మండల పరిధిలోని అన్ని రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లీంసోదరులు హాజరయ్యారు.

## విస్తృతంగా హాత్ సే హాత్ జోడో యాత్ర



ఎర్రుపాలెం, (ప్రభాతవార్త) :
హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం తెల్లపాలెం గ్రామం నందు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీతో కలిసి ఇంటింటికి ప్రచారం చేసారు. ప్రతి ఇంటికి తిరుగుతూ రాహుల్ గంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడోయాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తామో అని వివరిస్తూ ఇప్పటివరకు అధికారంలో ఉన్న బీజేపి, టీఆర్ఎస్ పార్టీలు చేసిన మోసం గురించి వివరిస్తూ కాంగ్రెస్ కరపత్రం, దోర్ పోస్టర్‌లను అందిస్తూ గడగడపకి ప్రచారం పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యకులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యాకులు బండారు నరసింహారావు, సొసైటీ ఉపాధ్యకులు కడియం శ్రీనివాసరావు, మేరీ చిన్నయ్య, బిసి సెల్ అధ్యకులు కోటపాటి పాండు రంగారావు, కంచర్ల వెంకటనరసయ్య, ఎస్‌సి సెల్ దేవరకొండ శ్రీను, గుడేటి బాబురావు, నండ్రు జనార్దన్, లింగాల నాగేశ్వరరావు, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ ఏడుకొండలు, కోటపాటి పూర్ణ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మదన్‌లాల్

వైరా, ఏప్రిల్17,(ప్రభాతవార్త):
సిరిపురం గ్రామంలో నారపోగు కిరణ్‌కుమార్, షర్మిల దంపతుల కూతురు మోక్షిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారి మోక్షితను ఆశీర్వదించారు. చిన్నారి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌లాల్ మోక్షితకు స్వీటు తినిపించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కిలారి కిరణ్‌కుమార్, మేడూరి రామారావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, అయినాల కనకరత్నం, ముప్పా క్రిష్ణార్జున్, గుంటుపల్లి ముఖేష్, వాకదాని వీరభద్రం, పుచ్చకాయల బాబు, విలాసాగరం నరేష్, విలాసాగరం మౌనిక, చప్పిడి భాస్కర్, చప్పిడి రాజలింగం, గోరింట్ల చందు, గొద్దుగొండ్ల వెంకటేశ్వర్లు, ఆదూరి ప్రేమ్‌కుమార్, గుజ్జర్లపూడి దేవరాజ్, పారుపల్లి నాగం, కారుకొండ బోస్, పోశం శ్యామ్, వల్లెపు రాము, నల్లమోతు లక్ష్మీనారాయణ, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కోర్టు ప్రాంగణంలో వాటర్ కూలర్ ప్రారంభం

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:



జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ కూలర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంజీరోడ్ బ్యాంకు సహకారంతో కక్షిదారులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు నాణ్యమైన తాగునీటిని అందించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, కే.దీప, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్‌లు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 17 -ప్రభాతవార్త:



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి చూడాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని నాగారం గ్రామంలో నాగారం ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. సోమవారం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం పెంపొందుతాయని అన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు, మూడవ బహుమతి రూ.13 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మల్లెల శ్రీరాంమూర్తి, నిర్వాహకులు లింగయ్య, కాటారపు బాబు, కోమల్ చౌదరి, కేసుపాక రవి, చౌగాని పాపారావు, కాటారపు లక్ష్మీనారాయణ, గంగపురి బాబురావు, బింగి ఏసుబాబు, కొండా హనుమంతరావులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు బీజేపీ, మోదీ కారణం

### -సీపీఐ నేత నరాటి ప్రసాద్

ములకలపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

దేశంలో పెరుగుతున్న ధరలకు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ కారణమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ మండిపడ్డారు. ప్రజాపోరుయాత్రలో భాగంగా మండల పరిధిలోని గొల్లగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప్పు, పప్పు, నూనె, కూరగాయలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు 500 శాతం పెంచి ప్రజల రక్తం తాగుతున్న దుర్మార్గుడు మోదీ అని ఆరోపించారు. ఒక్క అభివృద్ధి, సంక్షేమం పథకం అమలుచేయని ఏకైక ప్రధాని మోడీ అని విమర్శించారు. సీపీఐ ప్రజాపోరు యాత్ర మంగళవారం ములకలపల్లి వస్తుందని, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి ఎండి.యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:



ముస్లీం మైనార్టీల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రామవరం 9వ వార్డులో ఐదు లక్షల వ్యయంతో ముస్లీం మైనార్టీల వెల్ఫేర్ కమిటీ స్థల గోడ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్ మోరె రూప, బీఆర్ఎస్ నాయకులు మోరె రమేష్, అరుణ్, బాలాజీ నాయక్, సురేందర్, మజీద్, దొమ్మేటి నాగేశ్వరరావు, అవునూరి చంద్రయ్య, ముస్లీం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మసూద్, శమీ, అబ్దుల్, ఖాసీం, మస్తాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌రావు కుటుంబానికి చీమల ఆర్థిక సాయం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని రేపల్లెవాడ పంచాయతీలోని కాంగ్రెస్ కార్యకర్త యదళ్లపల్లి మోహన్‌రావు ఇటీవల కాలంలో తన పొలంలో నుంచి తిరిగి వస్తున్న క్రమంలో ఆవుల మంద తన వెంటపడి దాడి చేసి గాయపరనచడం జరిగింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు వెంటనే స్పందించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో రేపల్లెవాడకు చేరుకొని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మోహన్‌రావుకు ఇన్సూరెన్స్ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తగా అండగా ఉంటుందని, పార్టీలో కార్యకర్తలకు ఇన్సూరెన్స్ అందజేయడంలో కార్యకర్తలు ముఖ్యపాత్ర వహిస్తారని, పొదెం వీరయ్య చొరవతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడెం స్వామాట్, వల్లాల రాజయ్య, సనప వీరభద్రం, బర్ల రాంమూర్తి, పుణ్యం శ్రీరాములు, కల్తీ స్వామి, ప్రసాద్, పాపారావులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి



పాల్వంచ, ఏప్రిల్ 17 -ప్రభాతవార్త:

మండలంలోని జగన్నాథపురం గ్రామవాసి జర్పుల లింగ కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగితే కుటుంబ సభ్యులు గత సోమవారం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, ఆ సమయంలో పేషెంట్ పట్ల డాక్టర్ లహరి నిర్లక్ష్య వైఖరి, అహంకార పూరితంగా మాట్లాడిన తీరుపై సేవాలాల్ సేన జిల్లా నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. పేషెంట్‌కి ఫస్ట్‌న ఎయిడ్ చేసిన తర్వాత 15 నిమిషాలకు కడుపు ఉబ్బి, తలనొప్పి విపరీతంగా సీరియస్‌గా ఉందని డాక్టర్ చెప్పినా ఆమె పట్టించుకోకుండా ఫోన్‌లో చాటింగ్ చేరస్తున్నారు. పేషెంట్ పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాల్సిన డాక్టర్ ఇలా ప్రవర్తిచడం సరికాదన్నారు. వెంటనే అలాంటి వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బర్మావత్ హరినాయక్, గుగులోత్ భద్రు నాయక్, బదావత్ శ్రీను నాయక్, పులిసింగ్ నాయక్, కేలోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఎడవల్లి

పాల్వంచ, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:




పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ సెంటర్‌లో కేటీపీఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మద్దతు తెలిపారు. పారిశ్రామికంగా ఎంతో అభివృదినద చెందుతున్న మన పాల్వంచలో విద్యుత్ రంగ నిర్మాణ సంస్థలో అహోరాత్రులు శ్రమించిన 450 మంది కార్మికులను ప్రభుత్వం, సంస్థ అన్యాయంగా వారికి ఉపాధిని కల్పించకుండా వారి కుటుంబాలను రోడ్లపాలు చేసిందని, గతంలో కొంతమందిని పర్మినెంట్ చేసి ఈ 450 మంది కార్మికులకు అన్యాయం చేసిందని, ఈ సమస్యపై 450 మంది కార్మికులతో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరిని కలిసి వారి సమస్యను విన్నవించామని, అందుకు రేణుకా చౌదరి వెంటనే స్పందించి సీఎండీతో మాట్లాడారని, సీఎండీ వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, తర్వాత హామీని మరిచారని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఈ సమస్యను తీసుకెళ్లానని అన్నారు. వారు కూడా స్పందించి సీఎంకు బహిరంగ లేఖ రాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న గౌడ్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, రవూఫ్, వన్నాపురం శ్రీనివాస్, అశోక్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ తోఫాలు పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే**

**వనమా వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2 వేల మంది ముస్లీం పేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేద ముస్లీంలకు వాటిని పంపిణీ చేసి మాట్లాడుతూ... ముస్లీం మైనార్టీల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, సుమారు 50 మసీదులకు రూ.4 లక్షల నగదును పంపిణీ చేశామని, ముస్లీం సోదరుల అభివృద్ధి కోసం నా హయాంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు. 70 కోట్లతో ఉర్దూఘర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయించామని, త్వరలోనే రామాంజనేయ కాలనీ పక్కన ముస్లీంల కోసం కబరస్తాన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పాత కొత్తగూడెంలో ముస్లీం సోదరుల కోసం మరొక కబరస్తాన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నియోజకవర్గంలో ముస్లీం సోదరులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బదావత్ శాంతి, దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, ఏఎస్‌జే జిల్లా అధ్యక్షుడు ఎంఏ రజాక్, తహసీల్దార్‌లు శర్మ, వనమా కృష్ణప్రసాద్, నాగరాజు, కౌన్సిలర్ రుక్మాందర్ బండారి, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, యూసుఫ్, కాపు కృష్ణ, తిరుపతిరావు, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌కాన్, హమీద్, ఖయ్యూం, ఖలీల్, షరీఫ్ బాబా, మజీద్, రెహమాన్, సర్పంచ్ రతన్ నాయక్, మోతి, రాజేష్, కాళీ, పీరు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీడబ్ల్యూఏ క్వార్టర్లకు కౌన్సిలింగ్

కొత్తగూడెం, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మికులకు సోమవారం ఆర్‌సీవోఏ క్లబ్‌లో క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. 136 క్వార్టర్లకు దాదాపు 44 మంది ధరఖాస్తులు చేసుకున్నారని, వారిలో 27 మందికి క్వార్టర్ల అలాట్‌మెంట్ తీసుకున్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ డి.కిరణ్‌బాబు, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు రజాక్ పర్యవేక్షణలో ఈ కౌన్సిలింగ్ నిర్వహించారు. రుద్రంపూర్, గౌతంపూర్, సీ2, సీ, ఎండీ, ఎంహెచ్, టీ2 టైప్ క్వార్టర్లకు సీనియార్టీ ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా అలాట్‌మెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్లకోసం ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాలో పల్లెపల్లెకు ఓబీసీ... గడప గడపకు బీజేపీ కార్యకర్తల్లో జోష్ నింపింది

**- జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశాం**

**- బీజేపీ జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ రంగాకిరణ్**



చుంచుపల్లి, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త): జిల్లాలో ఓబీసీ మోర్చా చేపట్టిన పల్లెపల్లెకు ఓబీసీ... గడప గడపకు బీజేపీ కార్యక్రమం కార్యకర్తల్లో కొత్త జోష్ నింపిందని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీలోని శ్రీరామా ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావులతో కలిసి మాట్లాడు తూ... జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే. లక్ష్మణ్ పిలుపుమేరకు ఈ నెల 6 నుంచి అంబేద్కర్ జయంతి 14వ తేదీ వరకు కార్యక్ర మాన్ని జిల్లా వ్యాప్తంగా విజయ వంతంగా నిర్వహించామన్నారు. ప్రధాని మోదీ సారధ్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా సుపరిపాలనను అందిస్తూ దేశ ప్రజల మన్ననలు పొందుతున్నారని, ముఖ్యంగా దేశంలో నూటికి 70 శాతం జనాభా ఉన్నటువంటి ఓబీసీల అభివృద్దినద కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. మోదీ నాయకత్వంలో 27 మంది ఓబీసీ మంత్రులకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడమే ఓబీసీల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందనడానికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దానికి రాజ్యాంగ హోదా కల్పించడం, ఓబీసీ క్రిమిలేయర్ ఆదాయాన్ని ఆరు లక్షల నుంచి 8 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. కరోనా కష్టకాలంలో ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 54 కోట్ల మంది పేద బలహీన వర్గాల కుటుంబాలకు ఏడాదికి రూ.5 లక్షల ఉచిత బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అందిసోనతందని అన్నారు. ఉచితంగా వ్యాక్సినేషన్ వేయించడం జరిగిందని అన్నారు. గందం నాగేంద్ర ప్రసాద్, జల్లారపు శ్రీనివాస్, చింతలచెర్వు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్షించిన డీఎల్‌పీవో



చుంచుపల్లి, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త): చుంచుపల్లి మండల అభివృద్ధి పనులపై మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నూతన డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ సమీక్షించారు. ఈ వేసవిలో అన్ని పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనచో, గ్రామ పంచాయతీలోని లోకల్ సోర్స్ ద్వారా చేతి పంపుల ద్వారా, డైరెక్ట్ పంపింగ్ స్కీం, పీడబ్ల్యూఎస్ స్కీంల ద్వారా మంచినీటి సరఫరా జరగాలని తెలియజేశారు. అన్ని నర్సరీలకు షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేసి, అన్ని విత్తనాలు మొలకెత్తి, అవి ఏపుగా పెరగడానికి అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసి, వాటిని తక్షణం వాడుకలోనికి తేవాలని, విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయినందున సెలవుల్లో క్రీడా ప్రాంగణాలను అన్ని ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పల్లె ప్రకృతి వనాలు మొక్కలకు నీళ్ల పోసి, కలుపులు తీసి, పాదులు తీసి, చిట్టడవి లాగా తయారు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## బీసీ కులగణన చేపట్టాలి

**- సంతకాల సేకరణలో యెర్రా కామేష్**

పాల్వంచ, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త):



దేశ జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో బీసీల కులగణన చేపట్టాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బీసీ కులగణన చేపట్టకుండా బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ బీసీల వ్యతిరేకి అని నిరూపించుకొంటుందని విమర్శించారు. బీజేపీ నాయకులు పల్లెపల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ అని ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని, బండి సంజయ్ ఇన్ని సార్లు ఢిల్లీకి వెళ్లారు. ఒక్కసారి అయినా బీసీ కులగణన చేపట్టాలని మాట్లాడారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కోలా మల్లికా, కేతిని కుమారి, మునారి రాణి, యర్రంశెట్టి రాజేశ్వరి, మార్తమ్మలు పాల్గొన్నారు.

## ప్రజాపోరు యాత్రకు మద్దతుగా జీపుజాత

సుజాతనగర్, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త):



ప్రజాపోరు యాత్రకు మద్దతుగా జీపుజాతాను నిర్వహించారు. సోమవారం మండలంలోని గరీబ్‌పేట పంచాయతీలో ఈ జీపుజాతా జరిగింది. 17, 18 తేదీల్లో మండలంలో ఈ జాతా కొనసాగుతుందని నాయకులు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరుస్తూ ఈ నెల 14 నుంచి మే 14వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాపోరు యాత్ర చర్లలో ప్రారంభమై 19వ తేదీన సూజతనగర్‌కు చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనంనేని, సాబీర్‌పాషా, భూక్యా దస్రు పాల్గొన్నారు.

## ముస్లీంలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చుంచుపల్లి, ఏప్రిల్ 17 - (ప్రభాతవార్త): కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మండలంలోని ఏడు మసీదులకు గాను నగదు, 470 మంది పేద ముస్లీంలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్‌శాంతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్, కో ఆప్షన్ మెంబర్, సర్పంచ్ రతన్‌నాయక్‌లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపోరుయాత్ర

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా**



ఆళ్లపల్లి, ప్రభాతవార్త :

కార్పొరేట్ గుప్పెట్లో దేశ సంపద పోగుపడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ బీజేపీ పాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరుయాత్ర సోమవారం ఆళ్ళపల్లి మండలంలోని మర్కోడు గ్రామం నుండి యాత్ర మొదలై అనంతోగు వద్ద ముగిసింది. ఈ యాత్రకు మండలంలోని కార్యకర్తలు సుమారు 200 మోటార్ సైకిల్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. మర్కోడు గ్రామంలో సీపీఐ గద్దె వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం మండలం కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ .. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ప్రజా పోరు యాత్ర చేపట్టిందని, బీజేపీ కో హఠావో - దేశ్‌కో బచావో అనే నినాదంతో సీపీఐ ఆద్వర్యంలో ప్రజా పోరు యాత్రను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బందెల నరసయ్య, గుత్తుల సృతనారాయణ, పినపాక నియోజకర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఆళ్ళపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కమటం చంద్రకళ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోంది కుటుంబరావు, గుండాల, ఆళ్లపల్లి మండల కార్యదర్శులు గొగ్గెల కృష్ణయ్య, వాగబోయిన రమేష్, ఏఐఎస్ఎఫ్ జిలాన లనాయకులు షాహీద్, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, రామాంజీ, గూడెం ఉపసర్పంచ్ రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ సమ్మయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.


# మొక్కజొన్నలకు మద్దతు ధరేది ..?

- -కనికరం చూపని ప్రభుత్వం
- -నిలువునా దోచుకుంటున్న దళారులు
- -పెట్టిన పెట్టుబడి రావడం లేదని ఆవేదన
- -ఆందోళనలో అన్నదాతలు



చింతకాని, ప్రభాతవార్త :





రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వాలు జోలపాటలతో రైతులను మభ్యపెడుతున్నాయి. అలుపెరుగని శ్రామికుల్లా రైతులు బతుకు పోరు చేస్తూ మానవాళికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిని బిచ్చగాళ్ళుగా చేస్తున్నాయి. ప్రభుత్వ విధనాలు అనేవి ఏ రాజకీయ నాయకులతో సంబంధించనవి కావు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగ దయనీయ దుస్థితిపై ప్రతి ఒక్కరూ జాలి ఒలకబోస్తున్నారు తప్పా వారి సమస్యలను పరిష్కరించడం లేదు. రైతుల పట్ల కనికరం లేని ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టడంలో కాఠిన్యం ప్రదర్శిస్తున్నాయనడంలో సందేహం లేదనిపిస్తుంది.

ఆరుగాలం కష్టపడి పండించిన పంట అన్నదాత గుండెల్లో గుబేలు పుట్టిస్తోంది. శ్రమకు తగ్గ ఫలితం వస్తుందని ఆశించిన రైతుకు ఒకవైపు ప్రకృతి, మరోవైపు వ్యాపారుల రూపంలో తీవ్ర నిరాశే మిగిలిపోతుందని రైతులు, రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అప్పో సొప్పో తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతుకు సీజన్ ముగిసే వరకు కన్నీళ్ళే మిగులుతున్నాయి. ఇటు అప్పు ఇచ్చిన వడ్డీ వ్యాపారి, అటు పంట కొనుగోలుకు వచ్చిన దళారీ చేతిలో రైతులు బలవ్వక తప్పడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులకు తీవ్ర నిరాశే మిగిల్చిందని చెప్పాలి. మండలంలో ఈ సీజన్‌కు దాదాపు 25 వేల ఎకరాలలో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. అంతే కాకుండా కొద్ది మొత్తంలో పెసర, వరి, సాగు చేశారు. అత్యధిక శాతం మంది మొక్కజొన్న సాగు చేసి నష్టాన్ని చవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మూలిగే నక్కపై తాటి పండు పడిన్నట్టు అసలే రైతు పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే మళ్ళీ అకాల వర్షాలతో పంట నష్టం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ పంట నష్టపరిహారం కూడా చివరకు వస్తుందో రాదో తెలియని దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో సంబవించిన అకాల వర్షాలతో అన్ని పంటలు కలుపుకుని దాదాపు 30 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగి ఆశించినంత దిగుబడి కూడా రాలేదని తెలుస్తోంది. ఇలాంటి సమయంలోనైనా కనికరం చూపించి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మార్క్‌ఫేడ్ ద్వారా మద్దతు ధరతో రైతు పండించిన పంటలను కొనుగోలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వరి పంట మాత్రమే కాకుండా మొక్కజొన్నలనూ కొనుగోలు చేసి దళారుల నుండి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

**-మార్క్‌ఫేడ్‌ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి**

**-రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకటనర్సయ్య**

పండిన పండిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించి మార్క్ఫ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకట నర్సయ్య కోరారు. అకాల వర్షాలకు ఒకవైపు పంట నష్టం జరిగితే మరోవైపు దళారులు చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసిన ప్రజా ప్రతినిధులు

చంద్రుగొండ, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలో సోమవారం మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భోజ్యా నాయక్ అధ్యక్షతన విలేఖరుల సమావేశంలో మండలంలోని పలువురు జ్రా ప్రతినిధులు ముఖ్య నాయకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజానామా చేశారు. ఈ సందర్భంగా జారె ఆదినారాయణ మాట్లాడుతూ... గత కొద్ది రోజులు క్రితం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శ్రీనివాసరెడ్డికి మద్దతుగా మండలంలోని ఎంపీపీ బానోత్ పార్వతి వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, ఎంపీటీసీ సంగోండి వెంకట కుమారి, సొసైటీ డైరెక్టర్లు ఇస్లావత్ మోతి, పసుపులేటి వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడినడ, గ్రామ అధ్యక్షుడు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ అధ్యక్షుడు భోజ్యా నాయక్, మాజీ జేపీసీ చైర్మన్, టీఆర్ఎస్ నాయకులు సరేపల్లి శేఖర్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేసినట్లు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ... మండలంలోని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని వదిలి వేరే పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే తాను వెంట వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తూతమను పట్టించుకోకపోవడంపై పార్టీ జిల్లా నాయకులకు, మంత్రులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో మా నాయకుడు శ్రీనివాసరెడ్డిని పార్టీ నుంచి అధిష్టానం సస్పెండన చేయడాన్ని నిరసిస్తూ ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీకి రాజానామా చేసి శ్రీనివాసరెడ్డి వెంటే మేమంతా అంటూ తెలిపారు. అనంతరం భోజ్యా నాయక్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో కష్టపడి మండలంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అందరూ గెలిపించి పార్టీని మండలంలో బలోపేతం చేస్తే వేరే పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే బంటెదునద పోకడ పోతూ తన వెంట వచ్చిన నలుగురికే పార్టీ కార్యక్రమాలు చెప్తూ తమని పట్టించుకోకపోవడంపై జిల్లా అధ్యక్షుడు నుంచి ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పలుమార్లు మండలంపై ఎమ్మెల్యే వైఖరి బాగాలేదు. పార్టీ క్యాడర్ దెబ్బతింటుంది అంటూ ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే పార్టీ కనుమరుగవుతుందని చెప్పినా పట్టించుకోకపోవడం లేదని తెలిపారు. ఆఖరికి పార్టీ కోసం తలవంచి ఎమ్మెల్యేని సైతం కలిసిన తన తీరులో మార్పు రాకపోవడం అలానే మా నాయకుడైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పార్టీ నుంచి ససెనపండన చేస్తూ నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇదేకాక దశల వారీగా గ్రామాల్లోనూ సర్పంచ్‌లు దగ్గర నుంచి కార్యకర్తలు వరకు దశల వారీగా మరో 20 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజీనామాలు ఉంటాయని తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జారె ఆదినారాయణను ప్రకటించడంతో ఆయన గెలుపుకు మేమందరం కష్టపడి గెలిపించి తీరుతామంటూ మా నాయకుడు ఏ పార్టీలో చేరితే ఆ పార్టీలో చేరి అయినా ప్రకటించినా అభ్యర్థిని గెలిపిస్తామని తెలిపారు.

## మజీద్ అభివృద్ధికి మంత్రి పువ్వాడ రూ.12 లక్షల హామీ

**- తక్షణ సహాయం క్రింద 2 లక్షలు అందజేత**

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ శుక్రవారిపేటలోని మజీద్-ఏ ఇస్టాబుల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మజీద్ అభివృద్ధికోసం అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన మంత్రి పువ్వాడ మజీద్ భద్రతకై చుట్టూ ప్రహరీగోడ నిమిత్తం తన సీడీపీ నుండి 10 లక్షలు, మజీద్ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చుల నుండి 2 లక్షలు మొత్తం 12 లక్షలు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. తక్షణమే 2 లక్షలను తన వ్యక్తిగత సహాయకుడు రవికిరణ్ చేతులమీదుగా మజీద్ కమిటీ బాధ్యులు మోహబూబ్ అలీ, సాబీర్, గౌస్‌లకు అందజేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రికి ఈ సందర్భంగా మజీద్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బూల్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, నాయకులు షౌకత్ అలీ, నాయకులు తాజుద్దీన్, బీఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, శంషుద్దీన్, షకీనా, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్.. పదవ తరగతి

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ మధుసూదన్**

ఖమ్మం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: జిల్లాలో ఓపెన్ ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. సోమవారం ఐడీఓసీ అదనపు కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో ఓపెన్ ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 25 నుండి మే 4 వరకు ఓపెన్ ఇంటర్, పది పరీక్షలు జరుగుతాయని, ఓపెన్ ఇంటర్‌కు సంబంధించి 1278 మంది, పదవ తరగతి పరీక్షలకు 810 మొత్తం 2095 మంది బాలబాలికలు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీటి నిర్వహణకు 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు



చేయాలని, వేసవి దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి కేంద్రం వద్ద వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ప్రశ్నాపత్రాలను నిల్వ చేయడానికి పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాటు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్ర వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లతో మాస్ కాపీయింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, ఫ్లయ్యింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా ఉంచాలన్నారు. 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ సజావుగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం.వి. చారి, జిల్లావైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. మాలతి, డీసీటీఓ ఎస్ఎస్ ఎం. పాపారావు, పోలీస్, పోస్టల్, విద్యుత్‌శాఖ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



నగరంలోని 10వ డివిజన్ నందు సుడా నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను, చైతన్య నగర్ ఆర్చ్‌ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని అవసరమైన మేర అన్ని రోడ్లను సీసీలుగా మార్చగలిగామని అన్నారు. ఇప్పటి వరకు కార్పొరేషన్ పరిధిలో 12 కోట్ల సుడా నిధులతో 173 రోడ్లు వేశామని, ప్రజా అవసరాల మేరకు కార్పొరేషన్ పరిధిలో ఇంకా అవసరం అయిన చోట మర్ని రోడ్లు, డ్రైన్లు వేస్తామని, ముఖ్యంగా డ్రైన్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, చావా మాధురి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ డిఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కాటికాపరులకు మేయర్ నీరజ చేయూత

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో ఉన్న వైకుంఠధామాల్లో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే కాటికాపరి జాంబవంతుడు సొసైటీ సేవా ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మంల చేతుల మీదుగా వారి స్వగృహంలో మేయర్ అత్తమామల జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో ఉచితంగా కాటికాపరులకు ఆర్థిక సహాయంతో పాటు టీషర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కాటికాపరులు అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడమే కాకుండా, వృద్ధులు, భిక్షాటన చేసే వారికి వారి శక్తిమేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కాటికాపరులకు సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమని, ఇది దీర్ఘకాలిక సమస్యగా ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు, ఏపూరి తరుణ్, గట్టికొండ చుక్కయ్య, కాశయ్య, పడిశాల వీరస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్పు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వేసవి కాలం దృష్ట్యా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని పని వేళల్లో మార్పు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం పీకేఓసీ-2, పీకేఓసీ-4 అధికారులకు వినతి పత్రం అందజేశారు. తొలుత పీకేఓసీలో సర్ఫేస్ మైనర్, డ్రిల్‌ను ప్రైవేట్ వారికి ఇవ్వడాన్ని నిరసిస్తూ నల్ల జెండాలతో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఎంవీ రాంనర్సయ్య, నంబూరి శ్రీనివాస్, ఆవుల నాగరాజు, సురేందర్, సందీప్, మల్లేష్, పుల్లారావు, సుధాకర్, నాగేశ్వరరావు, రాజేశ్వరరావు, ప్రసాద్, అబ్రహం, కృష్ణ, రాజేష్, పాపారావు, రాందాస్, కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.



## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక: మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని టేకుపల్లి కేసీఆర్ టవర్స్ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులైన 263 మందికి ఇళ్ల పట్టాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత సుమారు ఒక వెయ్యి మంది లబ్దిదారులకు పట్టాలు అందజేసినట్లు, రెండవ విడత మంజూరు లబ్దిదారులకు ప్రస్తుతం పట్టాలు అందజేస్తున్నామన్నారు. 11 ఎకరాల్లో 1250 ఇండ్లు ఒకేచోట ఒక గేటెడ్ కమ్యూనిటీగా రూపుదిద్దుకున్నాయని, ఒక్కో ఇంటిపై 6లక్షలు వెచ్చించారన్నారు. విద్యుత్, అంతర్గత రోడ్లు, త్రాగునీరు, డ్రెయిన్స్‌తో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాదీ కేంద్రం, ఖమ్మం నియోజకవర్గంలో 120 కోట్ల ఖర్చుతో 2 వేలకు పైగా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేసినట్లు ఆయన తెలిపారు. డబుల్‌బెడ్ రూమ్ లబ్ధిదారుడి సొంతమని, ఇళ్లు కోల్పోతే మళ్లీ ఎప్పటికీ రాదని, దుర్వినియోగం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వాలి

**- అదనపు కలెక్టర్లు మధుసూదన్..స్నేహలత మొగిలి**

ఖమ్మం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కారమార్గం చూపాలని అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్‌లు అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే ను పురస్కరించుకొని సోమవారం ఐడీఓసీ సమావేశం మందిరంలో అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన శ్రీరామ రమాదేవి తన భర్త కరోనాతో



మరణించాడని, ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లావైద్యారోగ్య శాఖాధికారికి సూచించారు. ఖమ్మం నగరంల వికలాంగుల కాలనీకి చెందిన దుంగ ఎల్లమ్మ తన కోడలు తన కొడలు కరోనాతో చనిపోయిందని, కొడుకు మతిస్థిమితం కోల్పోయాడని, వారి పిల్లలను తానే చూసుకుంటున్నానని, ప్రభుత్వం నుండి పిల్లలకు ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తు సమర్పించగా తగిన చర్యలకై జిల్లా సంక్షేమశాఖ అధికారిని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా పాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ వినియోగదారులు విజయ డైయిరీలో నాలుగు సంవత్సరాల నుండి పాడి రైతులకు నగదు ప్రోత్సాహకం బకాయిలు కలవని, విజయ డెయిరీని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి శిరీష, ఆర్డీవో రవీంద్రనాథ్, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

**-సమిష్టి కృషితో సంస్థ నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*

యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకుని సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-4, కేపీయూజీ, కేసీహెచ్‌పీలను పరిశీలించారు. తొలుత పీకేఓసీ-2, పీకేఓసీ-4లను సందర్శించి వ్యూ ఫాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, క్వారీలోని పని ప్రదేశాల్లో బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. తర్వాత కేపీయూజీ మైన్ పరిశీలించి బొగ్గు ఉత్పత్తి పెంచాలని అన్నారు. అనంతరం కేసీహెచ్‌పీని సందర్శించి కోల్ ట్రాన్స్‌పోర్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలో 2023-24 సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలన్నారు. ప్రత్యేక ప్రణాళికలు త్వరగా తయారు చేసుకుని బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని మ్యాన్ పవర్, యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రతి రోజు కోల్ సకాలంలో డిస్పాచ్ చేయాలని, గనుల అధికారులు నిరంతరం పర్యవేక్షణలో ఓబీ నిర్దేశిత లక్ష్యాలను కూడా సాధించాలన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులు జి.నాగేశ్వరరావు, శ్రీనివాసచారి, నర్సి రెడ్డి, రాముడు, సురేష్, రాంబాబు, శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*




మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు పట్టణంలోని సంఘం కార్యాలయం నందు చలి వేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, వలసాల వెంకటరామారావు, గాజుల రమేష్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాండ్ల సురేష్, ఎడవెల్లి వెంకటయ్య, గువ్వ రాంబాబు, ఊటుకూరి సత్యనారాయణ, మాదాసు సాయిబాబా, మేద నాగేశ్వరరావు, పూజారి చందు, జక్కం రంజిత్, కాట్రగడ్డ సురేందర్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిద్దెల తిరుమలరావు

*మణుగూరు రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*



మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మణుగూరుకు చెందిన సిద్దెల తిరుమలరావును నియమిస్తున్నట్లు రాష్ట్ర మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(ఎంహెచ్‌పిఎస్)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మైన ఉపేందర్ మాదిగ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైన ఉపేందర్‌కు సిద్దెల తిరుమలరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం అందరిని కలుపుకొని అన్ని జిల్లాలో కమిటీలను వేసి పూర్తిస్థాయిలో నియామకాలు చేపట్టనున్నమన్నారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం జాప్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండలకేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

*అశ్వాపురం,ఏప్రిల్17,ప్రభాతవార్త.*

మండలకేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుభాగంలో సోమవారం అశ్వాపురం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత,సర్పంచ్ బానోత్ శారద ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 24గ్రామపంచాయతీల నుండి వివిధ పనులు,బ్యాంకు పనులకోసం వచ్చే ప్రజల,ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు,ప్రయాణీకులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. ఉపసర్పంచ్ భూక్యా చందులాల్, వార్డుసభ్యులు గాదె కేశవరెడ్డి,సఫలం అనిల్‌కుమార్,ఎంపీడీఒ వరప్రసాద్,ఎంపీఒ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నగ్గర్తి కృష్ణచైతన్య,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఇసుక రీచ్‌లలో అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*

మణుగూరు పినపాక మండలాల్లో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేసినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు తెలిపారు. మణుగూరు, పినపాక మండలాల్లో గోదావరిలో నిబంధనలకు విరుద్ధంగా సొసైటీ ఇసుక రీచ్‌లలో యంత్రాలతో ఇసుకను లారీల్లోకి లోడ్ చేసి డంప్ యార్డుకు తరలిస్తున్నారని, ఖమ్మం, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి ఇసుక కొనుగోలు కోసం వచ్చిన లారీలను నేరుగా గోదావరి నది ఒడ్డుకు పంపించి ఇసుక లోడ్ చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## మున్సిపాలిటీలో ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కువ శాతం ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి, చెత్త చెదారంతో నిండి పందులు నివసిస్తూ దుర్గంధభరితం అవుతున్నాయని తద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అనేక ఫిర్యాదులు అందాయని, పట్టణంలోని ఖాళీ స్థలం కలిగిన యాజమానులు ఖాళీ స్థలాల్లో ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు పట్టణం పరిశుభ్రంగా ఉండేందుకు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజలవద్దకు ఆర్టీసీ కార్యక్రమం

*అశ్వాపురం,ఏప్రిల్17,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మల్లెలమడుగు పంచాయతీ కార్యాలయంలో సోమవారం మణుగూరు డిపో మేనేజర్ స్వామి ఆధ్వర్యంలో ప్రజలవద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సర్వీసులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వికలాంగులకు 50శాతం రాయితీగల బస్‌పాస్‌లను అందజేస్తుందని,19న మల్లెలమడుగులో నిర్వహించే కార్యక్రమానికి వికలాంగులు సదరం సర్టిఫికెట్,ఆధార్‌కార్డు,రేషన్‌కార్డుతో హాజరై బస్‌పాస్ పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి సైదులు,వెంకటేశ్వర్‌రెడ్డి,పంచాయతీ గుమస్తా యెడెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర ఆరోపణలతో వేడెక్కిన మహాజనసభ

*అశ్వాపురం,ఏప్రిల్17,ప్రభాతవార్త.*

నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం మహాజనసభ ప్రస్తుత అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,మాజీ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి పరస్పర ఆరోపణలతో వేడెక్కింది.మొండికుంటలోని సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన మహాజనసభకు ముఖ్య అతిధిగా ఉమ్మడిఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తుక్కాని మాట్లాడుతూ గత పాలకవర్గం హయాంలో రెండుకోట్ల రూపాయల సంఘం ధనం దుర్వినియోగం చేశారని ఆరోపించగా,తాను అధ్యక్షుడిగావున్న పదవీకాలంలో ప్రతి సంవత్సరం ఆడిట్ జరిగిందని,మొండికుంట సర్పంచ్‌గా ఎన్నికైన రెండుసంవత్సరాల తర్వాత సంఘం నిధులు 45లక్షల రూపాయలకు ఒకర్లులేవని తనకు నోటీసు ఇచ్చినట్లు,తనవద్ద అన్ని ఆధారాలు వున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. 2021-22సంవత్సరంలో జరిగిన ఆడిట్‌లో 20లక్షల రూపాయల పైగా నిధులు దుర్వినియోగం అయినట్లు ఆడిట్ అధికారి నిగ్గ తేల్చారని, తనహయాంలో తనను, సీఈఓను బాధ్యులను చేసిన అధికారులు, ప్రస్తుతం జరిగిన నిధుల దుర్వినియోగానికి సీఈఓను ఒక్కడినే ఎలా బలిచేస్తారని,సంఘం అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని, ప్రస్తుత పాలకవర్గం చేసింది శూన్యమన్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న తరుణంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య కలుగజేసుకొని, సంఘం చట్టాలు తన పని తాను చేసుకుంటుందని,నిధుల దుఃర్వినియోగానికి ఎవరు పాల్పడినా తిరిగి సంఘానికి చెల్లించక తప్పదని,లాభాల్లోవున్న సంఘాన్ని తిరిగి లాభాలబాటలో నడిపేందుకు సంఘం అధ్యక్షుడు,డైరెక్టర్లు,సీఈఓ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. మహాజనసభలో సంఘం మాజీ అధ్యక్షులు కందిమళ్ల రాంరెడ్డి,కమటం వెంకటేశ్వర్‌రావు,సంఘ ఉపాధ్యక్షుడు కమటం సురేష్, డైరెక్టర్లు, సంఘసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలి

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం అందిసు_న మద్దతు ధర పొందాలంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని,జడ్పిటిసి పోశం నర్సింహారావు,సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావులు అన్నారు.సోమవారం రామానుజవరం గ్రామంలో మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో జడ్పిటిసి పోశం నర్సింహారావు,సొసైటీ అధ్యక్షులు కుర్రి,నాగేశ్వరరావులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో గ్రేడ్ ఏ రకం ధాన్యం రూ.2060 అదేవిధంగా గ్రేడ్ బి రూ.2040గా ధర నిర్ణయించి రైతులకు అండగా ఉంటుందన్నారు.తేమశాతం16గా ఉండేటట్లు రైతులు బాగా ఎండిన తర్వాత కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు రావాలన్నారు. రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు,సహకార సంఘం ఆడిటర్ సుజాత,రామసాని వెంకటరెడ్డి,మామిడిపల్లి సీతారాములు,టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సమ్మెకు దిగిన వీఓఏలు

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఐకేపీ వీఓఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెకు దిగారు. సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణలు ఇల్లెందులో సోమవారం ప్రారంభించారు. అనంతరం నవ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నిరవధిక సమ్మెలో కూర్చొన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అన్లైన్ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీఓఏ వ్యక్తిగత ఖాతాలో గౌరవ వేతనం ఇవ్వాలని, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వీవోఏకి సీసీగా ప్రమోషన్ కల్పించాలని, ఏ నెల వేతనం ఆ నెలలో వ్యక్తిగత ఖాతాలో జమ



చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షురాలు నవ్య, కార్యనిర్మాణ అధ్యక్షుడు పాపారావు, ప్రధాన కార్యదర్శి మోతీలాల్, కార్యదర్శి వసంతరావు, కోశాధికారి నీలాబాయి, ప్రమీల, సుల్తానా, పృద్వి తదితరులు పాల్గొన్నారు.




# సీపీఐ ప్రజా పోరు యాత్రకు బీఆర్ఎస్ సంఘీభావం

ఇల్లెందు, ప్రభాతవార్త :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనను నిరసిస్తూ సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రకు ఇల్లెందు పట్టణ బీఆర్ఎస్ సంఘీభావం తెలిపింది. సీపీఐ ప్రజాపోరు యాత్ర సోమవారం ఇల్లెందుకు చేరింది. స్థానిక జగదాంబ సెంటర్లో సమావేశం ఏర్పాటు చేశారు. సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెల్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలన, మోదీ మోసపూరిత పాలనను పెరిగిన ధరలను నిరసిస్తూ సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రకి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదేశాలతో తాము సంఘీభావం తెలిపామన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాపోరు యాత్రలో భాగస్వాములు కావడం సంతోషమని సీపీఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మోదీ ఒంటెద్దు పోకడలను నియంత్రించడమే లక్ష్యంగా పేదోడి




నడ్డి విరుస్తూ బతుకును భారం చేస్తున్నారని విమర్శించారు. చిన్న పిల్లాడి నుంచి వృద్ధుల వరకు అనేక రకాల వస్తువుల మీద ధరలు పెంచి పేదోడి బతుకుకుకు భారం చేస్తున్నారని విమర్శించారు. ఎదురు తిరిగిన వారిని సీబీఐ, ఈడీ దాడులతో బెదిరిస్తూ తమ ఆస్తులను కాపాడుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నెమలి ధనలక్ష్మి, ఎస్కె పాషా, కుంట నవాబు, యలమద్ది రవి, సనా రాజేష్, మెరుగు కార్తీక్, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, దేరంగుల పోషం, కొక్కు సరిత, నారాయణమ్మ, నీలం రాజశేఖర్, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, గుగులోత్ వెంకటేశ్, కాటా బాచి, సునేష్‌నాయక్, సూరజ్, గొడుగు రమేష్, మోటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 20 మండల కేంద్రంలో జాబ్‌మేలా

గుండాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

ఈ నెల 20న మండల కేంద్రంలో జాబ్‌మేలా నిర్వహిచనున్నట్లు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్స్ టి మల్లయ్య, ఎల్ చందూలాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 18 నుండి 35 సంవత్సరాలు ఉన్న నిరుద్యోగులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు బయోడేటాతో హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎవైనా సందేహాలు ఉంటే 9989025236, 9866445473 నెంబర్లకు ఫోన్‌చేయాలని సూచించారు.

## ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పాపారావు

ఇల్లెందు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ ఆదివాసి కాంగ్రెస్ కార్యదర్శిగా ఇల్లెందుకు చెందిన అరెం పాపారావును నియమిస్తూ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ రమావత్ జగన్‌లాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు సోమవారం అరెం పాపారావు విషయాన్ని విలేకరులకు తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, జాతీయ నాయకులు సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శివాజిరావు మోగెజీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నియామకం చేశారని పార్టీ నియమించిన పనులకు కట్టుబడి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అరెం పాపారావు తెలిపారు. తన నియామకానికి కృషి చేసి జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క, సీఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, భరత్‌చంద్రారెడ్డి, దుర్గాప్రసాద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ సమగ్రతను కాపాడుకొందాం..

## - సీపీఐ ప్రజాపోరు యాత్రలో సాబీర్ పాషా





ఇల్లెందు, ప్రభాతవార్త :

దేశ సమగ్రతను కాపాడుకోవడం కోసం బీజేపీ హటావో.. దేశ్‌కి బచావో నినాదంతో దేశవ్యాప్తంగా సీపీఐ చేపడుతున్న ఈ యాత్ర స్ఫూర్తితో అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రజాపోరు యాత్ర నాలుగో రోజు సోమవారం ఇల్లెందుకు చేరుకుంది. 24, 21 ఏరియాల ఇల్లెందు ప్రధాన రహదారులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న పోరు యాత్రకు ఎరుపెక్కి రొంపేడు నుంచి ఘనస్వాగతం పలికారు. స్థానిక జగదాంబ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజాపోరు యాత్ర రథసారథి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ యాత్రలో స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గంలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుతో అన్నదమ్ముల్లా కలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య మతం అంటూ విద్వేషాలు సృష్టించి అల్లర్లకు దారితీస్తున్నారని, ప్రభుత్వ సంస్థలన్నీ ప్రవేటు వ్యక్తులకు కట్టబెడుతూ వాళ్లని సంపన్నులుగా తయారీ చేస్తున్నారని దేశంలో నిరుద్యోగాన్ని పెంచుతున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగాన్ని పెంచుతున్నారని ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో బీజేపీని సాగనంపడమే ధ్యేయంగా సీపీఐ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఈ యాత్రకు జనం నుంచి విశేష ఆదరణ లభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలో భాగంగా రోళ్లపాడు ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.6 లక్షలు మంజూరీ చేయాలని, 21 ఓసీ ద్వారా నిర్వాసితులు అవుతున్న ప్రజలకు వేరే చోట ఇళ్లు నిర్మించి వారికి సరైన ప్యాకేజీని ప్రకటించాలని, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడు, సుదిమళ్లలను మండలాలుగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకొని ఈ ప్రాంతలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇవనఆవలని, పేదలందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తూ కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని పైసా ఖర్చు లేకుండా చేయాలన్నారు. ఈ పోరు యాత్ర సభ నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసనఉతన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, చాట్ల గణపతి, కుమ్మరి రవీందర్, బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, శంషుద్దీన్, వడ్ల శ్రీనివాస్, దాసరి రాజారామ్, కనకతార, శ్రీలక్ష్మి, కమటం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శుల నియామకం



ఇల్లెందు, ప్రభాతవార్త :

టీబీజీకేఎస్ సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ విభాగాలకు పిట్ కార్యదర్శుల్ని నియామకం చేసి జీఎం ఎం.షాలేమురాజుకు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సుదర్శనం రంగనాథం పరిచయం చేశారు. జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీగా గుగ్గిల యాదగిరి, జీఎం ఆఫీస్ అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్డీ మోయినుద్దీన్ బాషా, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీగా టి.అనిల్, జీఎం ఆఫీస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేణు, జీఎం ఆఫీస్ మహిళా రిప్రెజెంటీవ్‌గా కె.రజినిలను నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జీఎంకు పరిచయం చేశారు. కార్యక్రమంలో బ్రాంచి నాయకులు జె.వెంకటేశ్వర్లు, కల్లెం కోటిరెడ్డి, సంజీవరావులుపాల్గొన్నారు.

## 20న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

డోర్నకల్, ఏప్రిల్17, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం సొదరులకు ఈ నెల 20న ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ వాంకుడోతు వీరన్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పేద ముస్లిం సొదరులు అందరు సంతోషంగా పండుగను జరుకునేలా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశామన్నారు. ఈ వేడుకలో ముస్లింలు అందరు పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ కోటిలింగం, మైనార్టీ ప్రసిడెంట్ గౌస్‌పాషా, కో ఆప్షన్ మెంబర్ షేక్ లాలుమియా, అజిత్‌మియా, రజాలి, వాజిద్, జావిద్, షేక్‌లాల్ తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మఠంపల్లి 17 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలోని పెదవీడు వద్ద చోటు చేసుకుంది. మఠంపల్లికి చెందిన జడ సాయిరాం(28)డ్రైవర్. నాగార్జున సిమెంట్ పరిశ్రమలో డ్రైవర్‌గా పనిచేస్తూ ఆదివారం రాత్రి 11.40 ప్రాంతంలో తన మోటార్ సైకిల్‌పై మఠంపల్లి వస్తుండగా పెదవీడు గ్రామ శివారులోని గంగమ్మ గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయండి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
సిపిఐ తలపెట్టిన బిజెపి కో హటావ్.. దేశ్ కో బచావ్ ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సలీం పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై చేపట్టిన ప్రజా పోరుయాత్ర ఈనెల 19న పేట చేరుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో జరిగే బహిరంగ సభలకు రాష్ట్ర నాయకులు పలువురు హాజరౌతారని కావున మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం



చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసి పోరాటం చేసేందుకు ఇది ప్రధాన భూమిక కానుందని అన్నార. కేంద్రం మతోన్మాద విధానాలతో దేశంలో చిచ్చులు రేపి ప్రశాంతంగా ఉన్న దేశాన్ని రావణ కాష్టంగా చేసేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. దేశ సమైక్యతను కాపాడేందుకు ప్రజాపోరుయాత్రలో పాల్గొనాలని కోరారు. అనంతరం పట్టణంలో



ప్రజాపోరుయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జి రామకృష్ణ, సయ్యద్ రఫీ, షేక్ రంజాన్, జాకీర్, గౌసియా, నాగరాజు, సురేష్, వెంకటేశ్వరావు, పంబి దుర్గారావు, ఆసిఫ్, వెంకటరత్నం, రెహ్మతుల్లా, చిలకారావు తదితరులు పాల్గొన్నారు.




## గార్లలో 18కరోనా పాజిటివ్ కేసులు నమోదు

### -ఒకేపాఠశాలలో 14మంది విద్యార్థులు 4గురు సిబ్బంది



*గార్ల, ఏప్రిల్17 ప్రభాతవార్త:*
ఈమధ్య కాలంలో రాష్ట్రంలో అక్కడక్కడా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని వార్తలు వినడమే కాని ఒక్కసారిగా మండల కేంద్రంలో ఒకేచోట 18కరోనా పాజిటివ్ నమోదు కావడం ప్రజలను భయాందోళలకు గురిచేసింది. మండల కేంద్రంలోని బంజరా సేవాసమితి పాఠశాలలో 14మంది విద్యార్థులు, పనిచేస్తున్న 4గురు సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నమోదైనట్లు ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ తెలిపారు. ఆ పాఠశాలలోని కొంతమంది విద్యార్థులు సోమవారం స్థానిక సిహెచ్‌సికి రాగా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటివ్ రావడంతో వెంటనే పిహెచ్‌సి ఆద్వర్యంలో పాఠశాలలో క్యాంపు నిర్వహించి పరీక్షలు నిర్వహించనట్లు ఆయన తెలిపారు. మొత్తం 73మందికి పరీక్షలు నిర్వహించగా అందులో ఒకేసారి 18పాజిటివ్ కేసులు నమోదు కావడం జరిగిందని వెంటనే వారిని క్యారంటైన్‌లో ఉంచి మందులు అందించడం జరిగిందని ఆయన పెర్కొన్నారు. మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ ఈ.రాము పాఠశాలను సందర్శించి సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం స్ప్రే చేయించి శానిటేషన్ చేయించారు. కరోనా వైరస్ పోయిందిలే అని గత రెండు సంవత్సరాలుగా మరిచిపోయి ఎటువంటి ఆందోళన లేకుండా జీవిస్తుండగా ఒక్కసారిగా పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడం భయాందోళనలకు గురిచేస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు మాస్కులు ధరించి భౌతికదూరం పాటించాలని వైద్యాధికారి కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది శ్రీహరి, ఇస్మాయిల్‌బేగ్, పద్మ, అనిలా, పార్వతి, ఆశావర్కర్లు, తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి

*గార్ల, ఏప్రిల్17 ప్రభాతవార్త:*
పంచాయితీలలో గత నాలుగు సంవత్సరాలుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అద్యక్షులు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా మండల పరిధిలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా చాలీచాలనీ జీతాలతో పంచాయితీలలో విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. మూడు సంవత్సరాల అనంతరం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని సిఎం కెసిఆర్ అన్నారని, నాలుగు సంవత్సరాలు కావస్తున్నా నేటికి రెగ్యులర్ చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్యదర్శుల ఇబ్బందులను గుర్తించి రెగ్యులర్ చేసి అన్ని సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనిరసన కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, కిరణ్, సురేందర్, సరిత, కుమార్, కిషోర్, అనిల్, నరసింహ, మహేష్, అభిలాష్, రాజేందర్, తదితరులున్నారు.

## టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి రాము

*దమ్మపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షునిగా బి మోహన్, ప్రధాన కార్యదర్శిగా టి రాములను ఎన్నుకున్నారు. టి రాము దమ్మపేట మండలంలో టిటిఎఫ్ అధ్యక్షునిగా పనిచేస్తున్న క్రమంలో సంఘ సభ్యుల స వ ం స్ య ల న ం పరిష్కరించడంలో చూపిన చొరవ, సంఘ అభివృద్ధికి చేసిన సేవలకు గాను ఆయన నియామకం కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటలో ముందుభాగాన ఉండాలని తెలిపారు. అదే విధంగా మండలానికి చెందిన బి రాందాసు, వి రాంబాబులను జిల్లా కార్యదర్శులుగా ఎంపికయ్యారు.





## సమస్యల సాధనకు విఓఎల నిరవధిక సమ్మె



*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*
తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని విఓఎలు నిరవధిక సమ్మె చేపట్టారు. సోమవారం పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు అనుబంధ విఓఎలు టెంట్ వేసి సమ్మె నిర్వహించారు. తాము గత 20ఏళ్ళుగా గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్‌లు చెల్లించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. కాని మాకు ప్రభుత్వం నుండి తగిన విధంగా గుర్తింపు లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐడి కార్డులు ఇవ్వాలని, వేతనాలను నేరుగా విఓఎల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, అర్హులైన వారిని సిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, షాహీనా, శివకుమారి, బేబి, బుజ్జి, భాగ్యలత, సుజాత పాల్గొన్నారు.

## గుమ్మడవల్లిలో మంచినీటి బోరు ఏర్పాటు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*
ప్రజల సమస్యలను గుర్తించి వారికి ఇచ్చిన హామీని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిలబెట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో ఇటీవల ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఓ శుభకార్యక్రమానికి వెళ్ళడం జరిగింది. కాగా ఆ సమయంలో గుమ్మడవల్లి గ్రామ పెద్దలు మా ఊరిలో నీటి కొరత ఎక్కువగా ఉందని చెప్పడంతో వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సోమవారం గుమ్మడవల్లి బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడిమి సీత, చిమడపోయిన వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, సాయిల సత్యం, శ్రీను, కృష్ణారావు, నక్కినబోయిన రవి, ముక్కంటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విఓఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త*
గ్రామ స్థాయిలో డ్వాక్రా సంఘాలకు సహాయకులు (విఓఏ) గా విధులు నిర్వహిస్తున్న తమనుసెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలంటూ మండలంలోని విఓఏలు నిరసన సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకుసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ హాజరయి వారికి సంఘీభావం తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1706 మంది విఓఏలు డ్వాక్రా సంఘాలకు సహాయకులుగా పని చేస్తూనెలకు 3900 ల రూపాయల జీతంతో వెట్టి చాకిరీ చేస్తున్నారని, అవి కూడా 6 నెలలకు ఒకసారి ఇస్తూఅనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులు ఇవ్వాలని,నెలకు కనీస వేతనం 26 వేలతో పాటు 10 లక్షల సాధారణ ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసమ్మెలో మండల విఓఏల అధ్యక్షురాలు కమల, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అల్లింబి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుల ఇంటింటి ప్రచారం



*దమ్మపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*
సిపిఐ ప్రజాపోరుయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంచుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపట్టిన బిజెపి కో హటావ్.. దేశ్ కో బచావ్ ప్రజా పోరుయాత్ర 18వ తేదీ సాయంత్రం 5గంటలకు దమ్మపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ చేపట్టిన ఈ ప్రజాపోరుయాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అయోధ్య తదితర నాయకులు హాజరౌతారని అన్నారు. ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేసేందుకు ఇది ప్రధాన భూమిక కానుందని అన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు గ్యాస్ డీజిల్ నిత్యావసర ధరల భారాన్ని సామాన్యులపై మోపుతుందని అటువంటి కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, జెజవాడ రాము, దొంగ లక్ష్మీనారాయణ, శివన్నారాయాణ, నక్క నాగమణి, కూరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె బాట పట్టిన పంచాయతీ కార్యదర్శులు

**-రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్**

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 17*

పని మూరెడు జీతం జానెడు సామెతలా పంచాయతీలలో ఎటి చాకిరి చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ సమె నోటీసుకు అనుగుణంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు ఈ నెల 11న 4 సంవత్సరాల ప్రొబిహిషన్ కాలం పూర్తయి రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉండగా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రాష్ట కమిటి పిలుపు మేరకు ఈనెల 13న సమ్మె నోటీసు ఇస్తూ 15




రోజులు అనంతరం సమస్య పరిష్కరించకపోతే ఏప్రియల్: 28 నుండి నిరవధిక సమ్మెకు సమాయత్తం అయ్యారు. దీనికి అనుగుణంగానే దశల వారీ ఆందోళనకు శ్రీకారం చుట్టారు. ప్రదానంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని 4 సంవత్సరాల ప్రోహిభిషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని డిమాండ్ చేసారు అదేవిధంగా ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్మికులందర్ని జెపిఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొహిభిషన్ పిరీయిడ్‌లో బాగంగా గుర్తించాలని కోరారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలనేది ప్రధాన డిమాండ్‌గా కోరుతున్నారు జిలా పంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు తిలక్ కిషోర్ మాట్లాడుతూ సినియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పించాలని 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు అదేవిధంగా పరస్పర బదిలీలు స్పౌజ్‌బదిలీలకు అవకాశం కల్పించాలనే డిమాండ్లతో సమ్మెకు దిగుతున్నట్లు చెప్పారు.

## పార్శిల్ మాయ..-సెల్ ఫోన్‌కు బదులు..సబ్బు బిళ్ల

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 17*

ఎంతో ఉత్సాహంగా ఆన్‌లైన్‌లో సెల్ ఫోన్ కోసం ఆర్డరిస్తే చివరకు ఆ పార్శిల్ ఓపెన్ చేయగానే సెల్‌ఫోన్ బదులు సబ్బుబిళ్ల దర్శనమివ్వడంతో అవాక్కయ్యారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండలం పేరుపల్లికి చెందిన కడిమి జగన్ మీ షో యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 12న నోకియా 2660 మోడల్ సెల్ ఫోన్‌కు ఆర్డర్‌చేసాడు. వారం రోజులు గడిచిన తరువాత సోమవారం డెలీవరీ బాయ్ సంబందిత జగన్ వద్ద రూ. 1066లు తీసుకుని పార్శిల్ ఇచ్చాడు. పార్శిల్ తెరచి చూడగా సెల్‌ఫోన్‌కు బదులు పది రూపాయల సబ్బుబిళ్ల కనిపించడటంతో నిర్గాంతపోయాడు. తాను మోసపోయినట్లు గ్రహించి అక్కడే ఉన్న డెలివరీ





బాయ్‌ను నిలదీయంతో తిరిగి డబ్బులు వాపసు ఇచ్చాడు. కస్టమర్లు జాగ్రత్తగా ఉండకపోతే ఇలాంటి సంఘటనలు జరగవచ్చనేది మనకు తెలుస్తుంది.

# బిజెపి ఒత్తిడితో సిపిఐకి జాతీయ హోదా రద్దు

### -భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్ళు -ఐక్యంగా ఎన్నికల బరిలో వామపక్షాలు -వైరా బరిలో సిపిఐ-మీడియా సమావేశంలో సిపిఐ నేత బాగం

*వైరా, ఏప్రిల్17,ప్రభాతవార్త:*

బిజెపి భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్ళు వేస్తుందని, ప్రశ్నించే తత్వాన్ని చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యంకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. సోమవారం వైరాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నిజ స్వరూపం బయపడుతుందని ఆర్ఎస్ఎస్ జన సంఘ్ ఎజెండా అమలు చేయాలని బిజెపి చూస్తుందని అన్నారు. ఇప్పుడు బిజెపి దృష్టి భారత రాజ్యాంగంపై పడిందన్నారు. మతం, భాష, కులం, సంస్కృతి రాజకీయం చేసి లబ్ది పొందేందుకు ప్రయత్నం జరుగుతుందని హేమంతరావు ఆరోపించారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మొత్తం జాతీయస్థాయిలో



ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందన్న భావనతో కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. విమానయనం, రైల్వే, ఓడరేవులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ సహా అన్నింటిని అమ్మడమే లక్ష్యంగా బిజెపి పాలన సాగుతుందని అన్నారు. సిబిఐ, ఐటి, ఈడి లాంటి సంస్థలను రాజకీయ కక్ష సాధింపుకు వాడుకుంటున్న బిజెపి సమయస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. బిజెపి రాజకీయ ఒత్తిడితోనే కమ్యూనిస్టు పార్టీ జాతీయ హోదా రద్దు చేయడం జరిగిందని అన్నారు. ముస్లీంలు, కమ్యూనిస్టులు, మైనారిటీలు, క్రిస్టియన్‌లు అంటే బిజెపికి గిట్టదన్నారు. జాతీయ హోదా రద్దు తర్వాత మరిన్ని పోరాటాలు చేపడతామని, 22 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్టీ శాఖలు,సభ్యత్వాలు ఉన్నాయని, బహుముఖ పోరాటాలతో ప్రజలకు మరింత చేరువ అవుతున్నామని అన్నారు. వామపక్షాలు రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని, ఉమ్మడి కార్యచరణతో ముందుకు సాగుతామని, మేము వైరా బరిలో ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్లకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామక్రిష్ణ, యడ్లపల్లి శంకరయ్య, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు మట్టూరి వీరయ్య: కొండబాల

*వైరా, ఏప్రిల్17,ప్రభాతవార్త:*

వైరా మండలం కెజి సిరిపురంలో స్వాతంత్ర్య సమరయోధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టూరి వీరయ్య దశదిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ మట్టూరు వీరయ్య అజాత శత్రువు అందరిని కలుపుకొని మండల సమస్యల మీద పోరాడి గ్రామం అభివృద్ధి కృషి చేస్తారని అన్నారు.

పార్టీలో రాజకీయాల్లో తనదంటూ ముద్ర వేసుకొని అందరు మనల్ని పొందారని



అన్నారు. సంతాప సభ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జావిదు, మాజీ శాసనసభ్యులు బానోతు చంద్రావతి, మాలోతు రాందాస్‌నాయక్, రామ్మూర్తి నాయక్, దాసరి దానియేలు, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, పారుపల్లి కృష్ణారావు, నాగేశ్వరరావు, మచ్చా నర్సింహారావు, మచ్చా



వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు బాణాల వెంకటేశ్వర్లు, మచ్చా బుజ్జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, గ్రామ సర్పంచ్ సత్యప్రసూనాంబ, టిడిపి నాయకులు చెరుకూరి చలపతి, డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు, పినపాక సర్పంచ్ పుల్లంరాజు, ఎంపిటిసి మట్టూరు కృష్ణారావు, పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## బియ్యం వితరణ చేసిన యువకులు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 17*

మండల పరిధిలోని వెంకటియాతండాలో యువకులు ఒక గ్రూపుగా ఏర్పడి బాదిత కుటుంబాలకు అండగా ఉంటూ పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందిన బానోతు భద్రు కుటుంబానికి బియ్యాన్ని వితరణగా అందజేసారు ఈ సందర్బంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో ఏ ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించినా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయన్నారు. గ్రామాభివృద్దిలో తమ సహకారం అందిస్తూ బాదిత కుటుంబాలకు తోడుగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోతు బాలునాయక్,భాస్కర్, జర్పుల జగన్, లాలు నాయక్, టి బాబులాల్, నారాయణసింగ్, బావ్‌సింగ్, అఖిల్, ప్రేమ్, హరి, చంటి , బాదిత కుటుంబ సబ్యులు రాందాస్ లక్ష్మా, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరి చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 17*

ఇళ్ల స్తలాలు లేనివారికి స్తలాలను కేటాయించటంతోపాటు స్థలం ఉన్నవారికి ఇంటినిర్మాణంకు నిధులు మంజూరి చేయాలని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి అవుల అశోక్ డిమాండ్ చేసారు. సింగరేణి మండలం మాదారంలో సోమవారం బుడిగ జంగాల కాలనీలో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు సంబందించి సర్వే నిర్వహించారు ఈ సందర్బంగా అశోక్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా బుడిగ జంగాలు డేరాలు, రేకులషెడ్లలోనే నివసిస్తున్నారని కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ 20న మండల కేంద్రాలు, 24న జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, దర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎస్‌వి రాకేష్, మండలనాయకులు వేములపల్లి వీరన్న, కోయిల శ్రీనివాస్ , వేములపల్లి రమేష్ శ్రీను, నాగేశ్వరరావు, కల్తీ లక్ష్మీ నారాయణ, చీమల వెంకన్న గుంపెనపల్లి సత్యనారాయణ, చుక్కయ్య శ్రీనివాస్, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా ఫ్యాడ్ అందజేత

*వైరా, ఏప్రిల్17,ప్రభాతవార్త:*



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొణతాలపల్లి సుబ్బారావు, కోటేశ్వరి దంపతుల పెళ్లిరోజు పురస్కరిం చుకొని వైరా గుట్టబడి స్కూల్‌లో నవోదయ కోచింగ్ తీసుకుంటున్న 50 మంది పిల్లలకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు అందించారు. ధాతల నుండి గుట్టబడి స్కూల్‌కు స్నాక్స్ పరీక్ష ఫ్యాడ్స్ అందించిన లయన్స్‌క్లబ్‌ను ప్రధానోపాధ్యాయులు నాగబత్తిన భాస్కర్‌రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, టీచర్లు సుధారాణి, కర్లకంటి ఉషారాణి పాల్గొన్నారు.




# కల్లూరులో జరగబోవు ఆత్మీయ సమ్మేళనం పనులు ముమ్మరం చేయండి

## - జన సమీకరణపై సమీక్షించిన ఎమ్మెల్యే సండ్ర-తగు జాగ్రత్తలతో సమ్మేళనం విజయవంతానికి కసరత్తు

కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు, పెద్దకోరుకొండి గ్రామాల మధ్య ఈ నెల 19న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సారథ్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళన సమావేశానికి సమయం లేదు.. ఏర్పాట్లు ముమ్మరం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావును, జట్పీటీసి సభ్యులు కట్టా అజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. కార్యక్రమంలో సుమారుగా పది వేల మంది బీఆర్ఎస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరు కావాలని, సండ్ర వారికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏర్పాట్లు అతి వేగంగా పూర్తి చేయాలని, అక్కడ జరిగే ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటీసి సభ్యులు కట్టా అజయ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు జినుగు శ్రీనివాసరావు, ఎస్కె రఘు, నాయకులు జాలా వెంకట కృష్ణ, మాదల వెంకటేశ్వరరావు, మన్నే వెంకటేశ్వరరావు, తాళ్లూరు వెంకటేశ్వరరావు, సంజపు శ్రీను, కోలా వెంకటేశ్వంరావు, అస్సాన్, గొర్రెపాటి హనుమంతరావు, ఘంతాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# వి.యం. బంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం

పెనుబల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఐకెపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వి.యం. బంజర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలేఖ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్కినేని అలేఖ్య మాట్లాడుతూ గ్రామాలలో ఐకెపి, సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం, రైతుల నమోదు, ఎగుమతి విషయాల్లో రైతులకు ఇబ్బందులు ఉండకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం పుల్లారావు, ఏఇఓ దీపక్‌రెడ్డి, ఐకెపి పిసి ప్రసాద్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్య ప్రసాద్, స్థానిక ఎంపిపి గౌరవ సలహాదారు లక్కినేని వినీల్‌కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, స్థానిక ఎంపిటిసి వంగా



గూన్సీ నిరంజన్ గౌడ్, సిడిసి ఛైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ యూత్ కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, నీలాద్రి ఆలయ పాలక మండలి సభ్యులు వంగా సురేష్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగా చంద్రశేఖర్, ముత్యం సత్యనారాయణ, గోదా శ్రీనివాసరావు, గంధం దుర్గయ్య, గంధం స్టార్, పస్తం సంజీవయ్య, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సంభాని పరామర్శలు



కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఇటీవల మృతిచెందిన కల్లూరు పట్టణం శాంతినగర్ వాస్తవ్యులు, కల్లూరు గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికురాలు కాకాటి ధనమ్మ, బొల్లెపోగు అప్పమ్మ దశ దిన కార్యక్రమానికి సోమవారం ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరి కిరణ్‌కుమార్, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మండల బిసి సెల్ నాయకులు గుండ్ల పుల్లారావు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా నాయకులు గుర్రాల సత్యానందం, వార్డు సభ్యులు అష్రోజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తేళ్ళూరి కృష్ణ,ఖమ్మంపాటి వీరస్వామి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే 28 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధం

## నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపిస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి ఎంపిడిఓ బి. రవీందర్‌రెడ్డికి, తహశీల్దార్ శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు. నాలుగు సంవత్సరాల క్రితం విధుల్లో చేరిన తమను ప్రభుత్వం నేటి వరకు రెగ్యులర్ చేయకపోవడం శోచనీయం అని, సాధారణంగా రెండు సంవత్సరాలే ఉద్యోగులకు అప్రెంటిస్ పిరియడ్ ఉంటుందని తమకు ఈ నెల 11వ తేదితో నాలుగు సంవత్సరాలు పూర్తైందని ఆరోపించారు. నాలుగు సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్యదర్శులను ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొబేషన్ పిరియడ్‌గా పరిగణించాలని, అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శులకు ప్రమోషన్లు ఇవ్వాలని 317 జీవో వలన నష్టపోయామని పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని తద్వారా పరస్పర బదిలీలకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఈ నెల 27 వరకు సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 28 నుండి సమ్మెకు దిగుతామని నోటీస్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ యాకయ్య, సుదీప్, ఏ. సురేష్, పొరళ్ళ వేణు, ఏ. సుధారాణి, సిహెచ్. కోటేశ్వరరావు, ఎస్‌కె. యాకుబ్ పాషా, తమ్మినేని వెంకటరావు, ఉష, సురేష్,నరేష్ వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.



# ముస్లిం సోదరులకు సండ్ర ఇఫ్తార్ విందు

కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని కల్లూరు లోని జామే మస్జిద్‌లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రామానుజం, సిఐ హనూక్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, జట్పీటీసి కట్టా అజయ్‌కుమార్, ముస్లిం సదర్ సయ్యద్ అలి, మస్జిద్ సదర్ షేక్ ఇమాం, జట్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె. కమ్లి, సయ్యద్ ఇసాక్, సయ్యద్ అమీరుద్దీన్, ఎండి. హనీఫ్, ముజాహిద్, నాయకులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, బోబోలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, కాశిమళ్ళ నాగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, ఉబ్బన వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# కేశవాపురంలో కంటి వెలుగు ప్రారంభం

తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని కేశవాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ అధ్యక్షతన ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావూరి ఇశ్రాయేల్, సభ్యులు చిన్నంశెట్టి పద్మ, సాదం నాగమణి, కార్యదర్శి సైదులు, ఆశ వర్కర్, అంగన్‌వాడీ టీచర్, గ్రామ దీపిక, గ్రామ పెద్దలు గుంటుపల్లి అప్పారావు, చావా శేషగిరిరావు, సాదం రాఘవులు, వనిగండ్ల గోపాలరావు, పంచాయితీ విజయలక్ష్మి, దేవదానం తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపంథా ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాపంథా గ్రామ శాఖ సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ పేదలకు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నా చేయాలని, ఈ నెల 24వ తేదీన కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 20న తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పేద ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్ల నాతానేలు, కుమారి, నరేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను సర్పంచ్ మారెళ్ళ మమత, ఎంపిటిసి గోవింద విజయమ్మ సోమవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. నాణ్యతతో పనులు పూరిన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి వేణు, మాజీ ఎంపిటిసి జోసెఫ్, తమ్ములపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, వార్డు మెంబర్లు సైదా లాల్‌బేగ్, నరసింహారావు, భవాని, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*ముదిగొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :*

మండలంలోని గోకినేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల రైతు సమన్వయ అధ్యక్షులు పొట్ల వెంకట ప్రసాద్, జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్,. పచ్చ సీతారామయ్య, బంక మల్లయ్య, కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వల్లభి గ్రామంలో ........

మండలంలోని వల్లభి గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో వడ్ల కేంద్రాన్ని రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పొట్ల వెంకటప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ మాట్లాడుతూ.... రైతులందరూ దళారులకు తమ ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. అనంతరం తెలంగాన ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు సూచించారు. న తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులు మేలుకోరి రైతులు మోసపోవద్దనే ఉద్దేశ్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లభి సర్పంచ్ పొట్ల కృష్ణకుమారి, పొట్ల బుల్లి, పొట్ల రవి, రమణ, ప్రసాద్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. సోమవారం చెరువుమాధారం గ్రామం నందు కంటి వెలుగు శిభిరంను ఆగ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత ప్రారంభించారు. గ్రామంలో 18 ఏళ్ళు నిండిన వారందరు కంటి పరీక్షలు చేయించుకోవాలని వారు చెప్పారు. అవసరమైన వారికి కళ్ళ అద్దాలు పంపిణీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, పల్లె దవాఖాన డాక్టర్ ఎన్.నిరోష, పిఎంఎంవో వీణ, పిహెచ్ఎన్ చావ దుర్గ, హెచ్ఇవో చంద్రశేఖర్, ఏఎన్ఎం లు జ్యోతి, శ్రీదేవి, ఆశ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

*కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొత్త లింగాలలో పేదలకు ఇండ్ల స్ధలాలను కేటాయించాలని గ్రామీణ పేదల సంఘం ప్రతినిధులు సోమవారం డిమాండ్ చేశారు.సర్వే నెంబర్ 263, 264లో 4ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని ఇండ్ల స్ధలాలు లేని పేదలకు కేటాయించాలని కోరారు.సోమవారం ఈ మేరకు తహాశీల్దార్ కోట రవికుమార్‌ను కలసి లిఖితపూర్వకంగా విన్నవించారు.అదే విధంగా పోడు భూములకు పట్టాలివ్వాలని, సాగుదారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నరాటి చంద్రమోహన్, రేగళ్ళ ముత్తయ్య, నరాటి సత్యనారాయణ, కొండా నందీశ్వరరావు, కాసిం, తడిసి మొగ్గ రామారావు, దాసరి వెంకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరానికి విశేష స్పందన



*కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో సోమవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.డాక్టర్ నెల్లూరి చందన సారథ్యంలో వైద్య సిబ్బంది కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు.గ్రామస్తులు విరివిగా శిబిరానికి తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు.వైద్య సిబ్బంది అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు.ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కళ్ళజోళ్ళను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వాన్ని తరిమేసి అందరికీ వెలుగులు అందించేందుకే కంటి వెలుగు శిబిరాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాగా శిబిరం నిర్వహణ, సిబ్బంది పనితీరు, గ్రామస్తుల హాజరు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియను కామేపల్లి సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్‌లు పర్యవేక్షించారు.సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ సందీప్, హెచ్ఈవో బి. నరేందర్ నాయక్,ఏఎన్ఎం ఉష, హెల్త్ అసిస్టెంట్లు వి.సుధాకర్, జి.రాంబాబు,ఎం.శ్రీనివాస్,ఆప్తాల్మిక్ రాజశేఖర్,కంటి వెలుగు డిఇవో ఖాజా,అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్,ఆశా కార్యకర్తలు విజయ,కొర్రా నీల, పద్మ, రేఖ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ ఇఫ్తార్ విందు



*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

రంజాన్ పండుగను పురస్కరించుకుని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆధేశాలతో సోమవారం రాత్రి నేలకొండపలి ్ల లోని జమామసీదు ఆవరణ నందు ముస్లీమ్ సోదరులు ఎంతో పవిత్రంగా



జనరుపుకునే రంజాన్ నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇఫ్తార్ విందులో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ముస్లీమ్ సోదరులతో కల్సి పాల్గొన్నారు. మస్లీమ్ సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, నాచేపలి ్ల గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, స్ధానిక దేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జాశ్రీనివాసరావు, కుండా శ్రీనివాసరావు, ఆకుల వెంకయ్య, కొండ కనకప్రసాదు, ముస్లీమ్ సోదరులు ఎస్‌కే.జమాల్, ఎస్‌కే.అబ్దుల్, ఎస్‌కే.సత్తార్, ఖాలీదు, మీరా, ఖాజామియా, ఎస్‌కే.రహీం తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల దీక్షకు బీఎస్పీ మద్దతు

*చంద్రుగొండ, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:*

వీవోఏలు చేస్తున్న నిరవదిక సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా నాయకుడు మడకం ప్రసాద్ దొర నాయకులు దీక్షలో కూర్చున్నారు. మద్దతు తెలిపిన వారిలో ` మండల పార్టీ అధ్యక్షుడు ఎనుముల పిచ్చయ్య, కుక్కముడి చంటి, వీవోఏలు పాల్గొన్నారు.

## వాస్తవాలను పరిశీలించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి

*ఖమ్మం క్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

బాధితుల ఫిర్యాదుల్లోని వాస్తవాలను పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పాఠశాల అభివృద్ధికి రూ.15వేలు చెక్కు అందజేత

*నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం గ్రామంకు చెందిన అమరజీవి శాఖమూరి వెంకటనారాయణ 23వ వర్ధంతిని పురస్కరించుకుని శాఖమూరి వెంకటనారాయణ ట్రస్టు చైర్మన్ శాఖమూరి రమేష్ తమ ట్రస్టు తరుపున రూ.15వేలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కేటాయించారు. ఈమేరకు సోమవారం గువ్వలగూడెం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రాజుకు సదరు అమౌంట్ చెక్కును గ్రామ పెద్దలు అందచేసారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ పెద్దలు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు ఈశ్వరప్రగడ రంగారావు, గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వర్లు, లిక్కి వీరబాబు, విద్యా కమిటీ చైర్మన్ షేక్.ఆసాఫా, లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలు రంజాన్‌ను ఘనంగా నిర్వహించుకోవాలి

*మహబూబాబాద్, ఏప్రిల్17, ప్రభాతవార్త*

రాష్ట్రంలో నిరుపేద ముస్లింలు కూడా ఆనందోత్స వాల మధ్య రంజాన్ పర్వదినాన్ని జరుపుకునే విధంగా రాష్ట్రప్రభుత్వం దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం తహశీల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సొదరులకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పర్వదినాన్ని ప్రతి ఒక్క పేద ముస్లిం సొదరుడు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సొదరులకు మంత్రి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికోకరు స్వీట్లు తినుపించారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోతు కవిత, జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, జెడ్పి కో ఆప్షన్ ఎండి ఖాసీం, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, గద్దె